ANDHRA JYOTI, Vijayawada Regd No H 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

Telephone 4343

సంపుటి 9 : సంచిక 92 | విజయవాడ, అక్టోబరు 3, 1968 గురువారం | 6 పేజీలు : 12 పైసలు

12/2/2

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు పై
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

వర్క్స్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 234 విజయవాడ-2.

సుఖకరమైన పంటలకు! అధిక లాభాలకు!

గ్రోమోర్ ఆమోనియం సల్ఫేట్ 20.20%

మీకు కావలసిన గ్రోమోర్ ఎరువులను ఈ దోడ్డు వద్ద నింపే మా రిక్షా బ్యాదరతో నేరే సంప్రదించండి.

ఎరువులు

బాపూజీకి భారత ప్రజా కోటి శ్రద్ధాంజలి

రాజఘాట్ వద్ద గాంధీజీ సమాధికి రాష్ట్రపతి పుష్పాంజలి

ఢిల్లీ, కలకత్తా, బొంబాయి, హైదరాబాద్ నగరాలలో భక్తి ప్రపత్తులతో ఉత్సవాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 2—

వేలాది ఢిల్లీ పౌరులు నేటి ఉదయం రాజఘాట్ వద్ద గాంధీజీకి భక్తిపూర్వకమైన శ్రద్ధాంజలిని ఘటించారు.

రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ నుంచి సామాన్యుని వరకు నేటి ఉదయం నుంచి రాజఘాట్‌కు జీవవాహినిగా వస్తూ గాంధీజీ సమాధిపై పుష్పగుచ్ఛాలను వుంచారు మౌనంగా ముకుళిత హస్తాలతో అవనతముఖులై శ్రద్ధాంజలి ఘటించారు

రాజఘాట్ వద్ద దృశ్యం హృదయాన్ని కదలించివేస్తున్నది. విశ్వాల మనస్కులై వేలాది పౌరులు, పిన్నలు, పెద్దలు, ఎన్నో పాపలు, తల్లులు విషాదవదనులై బారులు తీరి గాంధీజీ సమాధి చెంతనే తల వంచుకు నడచిపోతున్నారు. వారు తమ అంతరాత్మలలో మహాత్ముని సంస్మరిస్తూ తమ నుంచి మహాత్ముని వేరుచేసిన విషాద ఘడియను నిందిస్తూ తమ ఆవేదనను, ఆవేళాన్ని మౌనంగా వారు వ్యక్తపరుస్తున్నారు.

నేటి ఉదయం రాజఘాట్ వద్ద ప్రార్థన, భజన కార్యక్రమం గంటసేపు జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్‌తోపాటు కేంద్ర ఆహార శాఖామంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్, సమాచార శాఖామంత్రి శ్రీ కె. కె. షా, పార్లమెంటు సభ్యులు, విదేశ దౌత్య ప్రతినిధులు, ప్రముఖ పౌరులు హాజరయ్యారు.

ఈ కార్యక్రమం అనంతరం రాష్ట్రపతి విజయఘాట్‌ను సందర్శించి, స్వర్గీయ ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి సమాధిపై పుష్పగుచ్ఛాన్ని వుంచారు. శ్రీ శాస్త్రి జన్మదినం కూడా నేడే.

గాంధీ శత జయంతి ఉత్సవాల సందర్భంలో శత జయంతి సంఘం తొమ్మిది అంశాల కార్యక్రమాన్ని రూపొందించింది ఆర్థిక రాజకీయ అధికార కేంద్రీకరణ, శాంతిసేనను రూపొందించడం ఆ కార్యక్రమంలో భాగంగా వుంది. జాతీయ సమైక్యతా నిర్మాణ కార్యక్రమంలో పాల్గొనడం శాంతిసేన కర్తవ్యం.

రాజఘాట్ వద్ద జరిగిన సూత్రయజ్ఞంలో వేలాది పౌరులు పాల్గొన్నారు. గాంధీజీకి ప్రీతిపూర్వకమైన భజనలు గానం చేశారు.

రాజఘాట్ వద్ద నుంచి రాష్ట్రపతి వెళ్ళేముందు శ్రీమదానంతో రాజఘాట్ వెనుక భాగంలో యమునానది వరద కరకట్ట నిర్మాణాన్ని చేపట్టిన యువకుల బృందానికి పరికరాలను ఇచ్చారు.

అహమ్మదాబాద్

అహమ్మదాబాద్, అక్టోబర్ 2— మహాత్మా గాంధీ జన్మస్థలం పోరేబందరులోని కీర్తి మందిర్‌లోను, అహ్మదాబాద్‌లో గాంధీ స్థాపించిన హరిజన్ ఆశ్రమంలోను ప్రార్థనా సమావేశం, సూత్ర యజ్ఞాలతో గుజరాత్‌లో గాంధీ శతజయంతి ఉత్సవాలు ప్రారంభమయినాయి.

హరిజన్ ఆశ్రమం వద్ద జరిగిన సమావేశంలో గుజరాత్ గవర్నర్, ముఖ్యమంత్రి, శ్రీ యు. ఎన్. ఢేబర్ ప్రభృతులు పాల్గొన్నారు.

గాంధీజీ స్మారకార్థం స్థాపించబడిన "సబర్మతీ విద్యాలయ"కు గవర్నర్ ప్రారంభోత్సవంచేశారు. ఒక తైలవర్ణ చిత్రాన్ని శ్రీ హితేంద్రదేశాయ్ ఆవిష్కరించారు.

గాంధీజీ ఆశయాలయిన అస్పృశ్యతా నివారణ, హరిజనోద్ధరణల విషయంలో అత్యంత కృషి గావించాలని నాయకులు ఉద్బోధించారు.

జైపూర్ లో

జైపూర్, అక్టోబర్ 2— ప్రజలు మహాత్మా గాంధిని అర్థం చేసుకొని, ఆయన అడుగుజాడల ననుసరించే విధంగా విద్యాసంస్థలు, సాంఘిక సంస్థలు గాంధీ సాహిత్యాన్ని ప్రచారం చేయాలని రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా చెప్పారు.

గాంధి శతజయంతి ఉత్సవాల సందర్భంగా జైపూర్ సమాచార కేంద్రం వారు ఏర్పాటుచేసిన గాంధి చిత్రాల, సాహిత్యం ప్రదర్శనకు ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ సుఖాడియా గాంధి సాహిత్యాన్ని పరిశీలలో పార్యాంశంగా కూడా చేర్చాలని చెప్పారు.

మహాత్మా గాంధి నాయకత్వాన దేశంలో సృష్టింపబడిన అహింసాయుత వాతావరణం కారణంగానే ఇండియాలో ప్రజాస్వామ్యం వర్ధిల్లుతున్నదని ఆయన పేర్కొన్నారు.

పలువురు ప్రముఖులు గాంధీజీ బోధనల గురించి ప్రసంగించారు.

బొంబాయిలో

బొంబాయి అక్టోబరు 2—గాంధిజీ శత జయంత్యుత్సవాలలో భాగంగా ఇక్కడి "మణి భవన్"లో ప్రార్థనలు జరిగాయి సూత్రయజ్ఞం నిర్వహించారు.

గాంధీజీ 1917 నుంచి 1934 వరకు భవన్‌లో వున్నారు.

మహారాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎమ్. డి. చౌధురి, డాక్టర్ జీవరాజ్ మెహతా, శ్రీ జి. ఎస్. ఢేశాయ్ ప్రభృతులు సభలో పాల్గొన్నారు.

గాంధీజీ బోధనల గురించిన గ్రంథాన్ని శ్రీ చౌధురి ఆవిష్కరించారు.

ప్రపంచమంతా యుద్ధానికి గురయి నాశనం అయిపోయినప్పటికి సామాన్య మానవుడు గాంధి సిద్ధాంతాలలో విశ్వాసాన్ని విడనాడబోడని శ్రీ ఎస్. కె. పాటిల్ పేర్కొన్నారు.

శ్రీయుతులు వి. వి. నాయక్ ప్రభృతులు గాంధీజీ గురించి ప్రసంగించారు.

కలకత్తాలో

కలకత్తా, అక్టోబరు 2— రాష్ట్ర గవర్నరు, శ్రీ ధర్మవీర, జస్టిస్ ఎస్.పి. మిత్రా ప్రభృతులు గాంధీఘాట్ వద్ద గాంధీ స్మారక చిహ్నంపై పుష్పగుచ్ఛాలను వుంచడంతో కలకత్తాలో గాంధీ శతజయంతి ఉత్సవాలు ప్రారంభమైనాయి.

ప్రార్థనా సమావేశం జరిగింది.

గాంధీజీ మహత్తర ఆశయాలను అనుసరించవలసిందిగా శ్రీ మిత్రా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సమైక్యతా ప్రతిజ్ఞా స్వీకరణ జరిగింది శ్రీ అజయకుమార్ ముఖర్జీ ప్రభృత ప్రముఖులు మారిషస్ సమాచార మంత్రి శ్రీ ఆర్. జీతా కూడా ప్రార్థనా సమావేశానికి హాజరయారు.

రచయితల భవనంలోని గాంధి చిత్రం వద్ద, మరి కొన్ని చోట్ల మహాత్మా గాంధి ఎగ్రహాలకు పుష్పమాలలు సమర్పించడం జరిగింది.

ఆకాశవాణి కలకత్తా కేంద్రం నుంచి నేటి ఉదయం శ్రీ దర్శవీర ప్రసంగిస్తూ మహాత్మా గాంధి తన జీవితమంతా శారీరక, మానసిక పరిశుభ్రత ప్రచారానికి వినియోగించారని పేర్కొన్నారు

గాంధీజీ ఆశయాలను అమలు పరచడంలో ప్రతి వారు సమధికోత్సాహం చూపాలని ఆయన అన్నారు.

వృద్ధులైన రాజకీయ బాధితులకోసం నిర్మించబడిన ఒక వివాహవ్యవహారానికి గవర్నర్ శ్రీ ధర్మవీర ప్రారంభోత్సవం చేశారు.

ఆ సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ, స్వాతంత్ర్యోద్యమంలో తాను నిర్వహించిన పాత్రకు బెంగాల్ గర్వించాలని పేర్కొన్నారు. ఈ వివాహగృహం స్వాతంత్ర్యోద్యమంలోని రాజకీయ బాధితులకు ఉపకరిస్తుందని ఆయన చెప్పారు.

లక్నోలో

లక్నో, అక్టోబర్ 2— గాంధీ శతజయంతి సందర్భంగా ఇక్కడ ప్రజలంతా తెల్లవారుజామునే రామధున్ శ్రవణంతో మేల్కొన్నారు.

మహాత్మా గాంధీ చిత్రపటాల ఆవిష్కరణ జీవితచరిత్ర ఎగ్జిబిషన్ కవిసమ్మేళన్, ముషాయిదా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది.

పరిశుభ్రతా ప్రచార కార్యక్రమం, టి. బి. నీర్ల అమ్మకం, హరిజనులతో వంకి భోజనాలు వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు

జలంధర్ లో

జలంధర్, అక్టోబర్ 2 -ఇక్కడ నేటి ఉదయం 24 మంది భాటీ ధరించిన నాయకులు మహాత్మా గాంధి విగ్రహంవద్ద పుష్పగుచ్ఛాలను ఉంచడంతో గాంధి శతజయంతి ఉత్సవాలు ప్రారంభమయినాయి.

గంటసేపు జరిగిన ఉత్సవంలో "రామధున్" గానం చేయడం ఒక ప్రత్యేక విశేషం.

హైదరాబాదులో

హైదరాబాద్, అక్టోబరు 2— నేటి ఉదయం ఇక్కడ గాంధీ జయంతి ఉత్సవాలు మురికివాడల పారిశుద్ధ్యంతోను, ప్రభాత భేరీలతో ను ప్రారంభమైంది.

గాంధి ఉత్సవాల ఆతిథిసంఘం నగర శాఖ తొమ్మిదిగంటలసేపు విరివధిక సూత్రయజ్ఞాన్ని నిర్వహించింది.

శేవరాములెల్లలో వి పర్వోదయ కేంద్ర కార్యకర్తలు 100 మంది 100 నిమిషాల సేపు శ్రమదానం, సూత్రయజ్ఞం, తదితర నిర్మాణాత్మక కార్యక్రమాలను నిర్వహించారు.

డోగ్రిలో గాంధీ స్వీయ జీవిత చరిత్ర

జమ్ము అక్టోబరు 2 —మహాత్ముని స్వీయ జీవిత చరిత్ర డోగ్రీభాషలోకి అనువదించబడింది.

జమ్ము,హిమాచల ప్రదేశ్‌లలో నివసించే డోగ్రాల భాష డోగ్రీ.

దీనిని రాష్ట్ర గవర్నర్ శ్రీ భగవాన్ దాస్ సహాయ్ విడుదల చేస్తారు.

ఇటీవల బ్రజిలి సందర్శించినప్పుడు రియో డి జనీరోలో గాంధీజీ విగ్రహం వద్ద పుష్పమాలను సమర్పించిన భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి

భారతీయ నౌకా సంస్థ టన్నేజి

"విశ్వ వికాస్" రాకతో అయిదు లక్షలను దాటింది

బొంబాయి, అక్టోబర్ 2— పోలెండ్ నౌకా నిర్మాణ కేంద్రంవారు కొత్తగా విడుదల చేసిన 'విశ్వవికాస్' అనే నూతన నౌక రాకతో ఇండియా నౌకా సంస్థవారి టన్నేజి విజయదశమి నాడుగానాను అయిదు లక్షల టన్నులను దాటింది

పేదల, హరిజనుల సముద్ధరణకు కృషి

గాంధి శత జయంత్యుత్సవ సంవత్సరంలో ప్రభుత్వాలకార్యక్రమంకావాలనిగవర్నర్ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్, 2—

పేదల, హరిజనుల సముద్ధరణ గాంధి శత జయంత్యుత్సవ సంవత్సర కాలంలో అన్ని ప్రభుత్వాల ప్రధాన కార్యక్రమం కావాలని గవర్నర్ శ్రీ భండూభాయ్ దేశాయ్ నేడు సూచించారు

మానవాళి సంక్షేమానికి గాంధీజీ సూచించిన మార్గం

అందరు అనుసరించాలని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప ఉద్బోధ

బెంగుళూరు, అక్టోబర్ 2—

మానవులలో సుఖశాంతులను పెంపొందించేందుకు గాంధీజీ సూచించిన ఆశయాలను అనుసరిస్తామని ప్రజలంతా గాంధీ శత జయంతి సంవత్సరంలో ప్రతిజ్ఞబూనాలని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప నేడిక్కడ ఉద్బోధించారు

ఇక్కడ గాంధీ భవన్‌లో నేటి సాయంత్రం గాంధీజీ శత జయంత్యుత్సవాలను ప్రారంభిస్తూ, శ్రీ భండూభాయ్ దేశాయ్ పై విధంగా అన్నారు.

గాంధీజీ విజ్ఞప్తిని పుచ్చుకొని, ఆయన బోధనలను అనుసరించడం ఎప్పుడంతా చాలా అవసరమని ఆయన ఉద్బోధించారు. గాంధీజీ ఆదర్శాలను బోధించే పాఠ్య గ్రంథాలను పోస్టుగ్రాడ్యుయేట్ విద్యవరకు అన్ని తరగతులకు నిర్ణయించాలని ఆయన ఉద్ఘాటించారు.

గాంధీజీ శత జయంత్యుత్సవాలలో భాగంగా హరిజన సముద్ధరణకు, మద్య నిషేధానికి నగరమేయర్ శ్రీమతి కుముద్ నాయక్ అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పడినట్లు శ్రీ రామకృష్ణదూత్ తొలుత స్వాగతం చెబుతూ వెల్లడించారు.

సభకు శ్రీమతి కుముద్ నాయక్ అధ్యక్షత వహించారు, తమ నిత్య జీవితంలో గాంధీజీ సిద్ధాంతాలను అనుసరించవలసిందిగా జంటనగరాలలోని ప్రజలకు శ్రీమతి కుముద్ నాయక్ విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి ప్రసంగం

గాంధీజీ శత జయంతి సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలలో హరిజనుల సముద్ధరణ, హిందూ, ముస్లిం సమైక్యం అత్యంత ప్రధానమైనవని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు.

మహాత్మా గాంధి మాజీ అంతరంగిక కార్యదర్శి శ్రీ ప్యారేలాల్ ప్రసంగిస్తూ దేశం ఈనాడు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిలో ప్రణాళిక ఒక్కటీపరిష్కారం కావాలంటే అన్నారు గాంధీజీ సిద్ధాంతాలు సర్వోదయం ప్రణాళికలో ప్రతిబింబించకపోతే ప్రణాళిక వృథాకాగలదని ఆయన అన్నారు.

శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ గాంధీ శతజయంత్యుత్సవ సందర్భంలో ప్రపంచవ్యాప్తంగా చేపట్టిన వివిధ కార్యక్రమాలను వివరించారు, గాంధీ సిద్ధాంతాలను ప్రపంచ ప్రజలందరూ ముగ్ధులైనారని, ప్రపంచ నాయకుడుగా ఖ్యాతిగాంచారని ఆమె చెప్పారు.

గాంధీజీని మరింత శ్రద్ధగా అధ్యయనం చేయవలసిన అవసరం కలదని ఆయన చెప్పారు. దేశానికి విముక్తికలిగించగలిగినది గాంధీజీ సిద్ధాంతాలు మాత్రమేనగి ఆయన స్పష్టంచేశారు.

గాంధిజీ శత జయంత్యుత్సవ సంవత్సరంలో ప్రధాన కార్యక్రమం "దరిద్ర నారాయణ సేవ" కావాలని శ్రీ ప్రభాకరీజీ ఉద్ఘాటించారు.

"తన సిద్ధాంతాలను గుడ్డిగా నమ్మమని గాంధీజీ బోధించలేదు. వివేచనాశక్తి నుపయోగించి పరిస్థితులనుబట్టి నడచుకొనాలని చెప్పారు" అని ఆయన అన్నారు.

ఇక్కడ ప్రదేశ్ కాంగ్రెస్ భవనంలో గాంధి శతజయంత్యుత్సవ కార్యక్రమంలో శ్రీ నిజలింగప్ప ప్రసంగించారు.

"గాంధిజీ ఇండియాలో మాత్రమే మహాత్ముడుకారు. ప్రపంచానికే మహాత్ముడు గాంధిజీ జీవిత చరిత్రను వివిధ భాషలలో ప్రచురించడానికి ఎ.ఐ.సి.సి. ఎంతో ఆశిస్తున్నది." అని ఆయన చెప్పారు.

స్వాతంత్ర్యానంతరం కాంగ్రెసు సంస్థను రద్దుచేయాలన్న గాంధీజీ కోరిక మన్నించాలన్న సూచనలను ప్రస్తావించి గాంధీజీ తమ వృతికి ముందు ఇటువంటి సూచన చేశారని దానిపై కాంగ్రెస్‌లో అభిప్రాయ భేదాలు వచ్చి దాన్నిగురించి సమగ్రంగా చర్చించాలనుకున్న సమయానికి ఆయన హత్యజరిగిందని శ్రీ నిజలింగప్ప చెప్పారు, సంస్థపట్ల ఎటువంటి దోహం గాంధీజీ చూపలేదని ఆయన చెప్పారు.

సంవత్సరంపాటు గాంధి శత జయంతి ఉత్సవాలు ప్రారంభమవుతున్న ఈ రోజు గాంధి స్మృతులను మనస్సులకి తెచ్చుకొని ఆయన అహింసా సిద్ధాంతాలను ఎంతవరకు అమలు పరుస్తున్నామో తేల్చుకొనవలసి వుంటుందని ఆయన అన్నారు.

ఈ సంవత్సరం మైసూరు ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అధికంగా కృషి చేయగలదని ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ వివరించారు. ప్రభుత్వంతో ప్రజలు ఈ విషయమై పూర్తిగా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

బెంగుళూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ వై. రామచంద్ర మాట్లాడుతూ నగరం మురికి వాడలలో హరిజన సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యమిచ్చి కృషి చేస్తున్నట్టు చెప్పారు

నగరంలో మాంసాహార దుకాణాలు, మద్యపాన గృహాలు మూసివేయడం జరిగింది.

సమితి నియమావళిలో అహింసా సిద్ధాంతం ప్రాధాన్యం

గాంధి శతజయంతి ఉత్సవాల ప్రారంభం సందర్భంలో ఉథాంట్ సందేశం

న్యూఢిల్లీ అక్టోబర్ 2—

గాంధిజీ ప్రబోధించిన అహింస సిద్ధాంతం సమితి నియమావళిలో అత్యంత ముఖ్యమైనదని సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ పేర్కొన్నారు

ఆకాశవాణి ద్వారా ప్రసారమైన ఉథాంట్ ప్రసంగంలో, గాంధిజీ అహింసా సిద్ధాంతాన్ని గురించి ప్రస్తావించి, ప్రపంచంలో ఏదేశం మరొక దేశానికి బానిసగా వుండరాదని, బలప్రయోగాన్ని అన్ని దేశాలు పరిత్యజించాలని సమితి నియమావళి నిర్దేశిస్తున్నదని, ఆ రూపంలో గాంధిజీ ప్రబోధించిన అహింసా సిద్ధాంతాన్ని సమితి స్వీకరించిందని అన్నారు.

గాంధీ శత జయంతి ఉత్సవాల ప్రారంభం సందర్భంలో ఆకాశవాణి ఈ ప్రసంగాన్ని విన్న ప్రసారం చేసింది.

గాంధీజీబోధలు ఆయన కాలానికి, లేదా భారతదేశానికి మాత్రమే పరిమితమై లవని, విశ్వవ్యాప్తంగా వాటికి ప్రాధాన్యం వున్నదని, గాంధీజీ సిద్ధాంతాలు అజరామరమని ఉథాంట్ అన్నారు.

అహింసాత్మక విధానం ప్రాధాన్యం అమూల్యమైనదని రానున్న కొద్ది సంవత్సరాలలో రుజువు కాగలదని, గాంధీజీ జీవించి వున్నప్పటి కాలంలో ఆ సిద్ధాంతం ఎంత బలమైన శక్తిగావున్నదో అంతకంటె బలమైన శక్తితో ప్రస్తుత తరుణంలో వినియోగపడగలదని ఆయన ఆశాభావం వ్యక్తపరచారు.

ఉథాంట్ ప్రసంగ పూర్తిపాఠం

"గాంధి శతజయంతి ఉత్సవాలప్రారంభ సమయంలో సందేశం యివ్వవలసిందిగా నన్ను కోరారు. ఈ సందర్భంలో నా అభిప్రాయాలను తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. అందుకు కారణం. అమెరికాలోని పౌర హక్కుల ఉద్యమంతోపాటు ప్రపంచంలో ఇతర ప్రాంతాలలో గాంధిజీ ఆదర్శాలు ప్రగాఢమైన ప్రభావం కలుగజేశాయి. మరొక కారణం ఆయన సిద్ధాంతాలలో హెచ్చు భాగం సమితి నియమాలకు, సూత్రాలకు అనుగుణమైనవిగా వుండడం.

"సాంఘిక అభివృద్ధితో. సమున్నత జీవన ప్రమాణాలను, మరింత స్వేచ్ఛను సాధించడానికి కృషిచేయాలని సమితినియమావళి నిర్దేశిస్తున్నది. ప్రాథమిక మానవ హక్కులనుగా, మానవుని వ్యక్తిత్వం, గౌరవంపట్ల, సర్వమానవుల సమాన హక్కులు, అన్ని జాతుల మధ్య సమాన ప్రతిపత్తిని పెంపొందించడంపట్ల సమితి తన విశ్వాసాన్ని పునరుద్ఘాటించింది

"ఏ దేశం మరొక దేశానికి బానిసగా వుండరాదని సమితి లక్ష్యం ఇదే సమితి ఆదర్శం బలప్రయోగానికి స్వస్తిచెప్పాలని సమితి మనలను కోరుతున్నది

'మానవ వ్యక్తిగత విశిష్టత పరిరక్షణకు గాంధిజీ తమ తొలి అహింసాపూర్వమైన "సత్యాగ్రహ" ఉద్యమాన్ని ప్రారంభించారు దానిని ఆయన ఈ శతాబ్దారంభంలో దక్షిణ ఆఫ్రికాలో ప్రారంభించారు. సత్యమనే ఆయుధాన్ని కృతనిశ్చయంతో, ప్రయోజనాత్మక రీతిలో వినియోగించిన ఎక్కడో హింసారహితంగా శాంతియుతమైన పరివర్తనను గాంధీజీ విశ్వసించారు.

"నిజంగా ఈ శతాబ్దంలో అనుసరించదగు ఉన్నత ఆదర్శం ఇది.

"అహింసా మూర్తిగా గాంధిజీని అభివర్ణించడం సహేతుకమైనది. మహత్తరమైన సర్వమతాలలోను ఈ దృక్పథం ప్రస్ఫుటంగా కానవస్తుంది నా మతమైన బౌద్ధమతానికి ఇదే మూలం.

"అసహనం, హింస, ప్రతికార చర్య అనే వాటికి బౌద్ధ మతంలో తావులేదు.

"తన ప్రేమలో వివేకవంతమైన ఆదర్శాలతో బుద్ధుడు మానవులలో మార్పు తీసుకురావడానికి చేసిన తొలి ప్రయత్నం నాటి నుంచి నేటి వరకు బుద్ధుని పేరుతో ఇంత వరకు ఒక్క నెత్తుటి బొట్టు కూడా చిందడం రగలేదు.

"తనను వ్యతిరేకంగా ఇతరులు మాట్లాడినప్పుడు అగ్రహాన్ని లేదా అసూయను ప్రకటించరాదని బుద్ధుడు కోరాడు. బలప్రయోగంతో కంటె అహింస ద్వారా మరింత సుస్థిరమైన ఫలితాలను సాధించవచ్చునని గాంధి రుజువు చేశారు. లక్ష్యశుద్ధితో శాంతియుత మార్గాన ఆశయసాధనకు కృషిజరగాలని గాంధీజీ ప్రబోధించారు. ఆదర్శవంతమైన, ఎచ్చరమైన ఆశయసాధనకు వినియోగించే మార్గాలు కూడా అంత ఎచ్చరమైనవిగా వుండాలని గాంధీజీ బోధించారు.

"ఏ మార్గం అవలంబించినా లక్ష్యాన్ని సాధించాలనేవాదనను గాంధీజీ తిరస్కరించారు. అపవిత్రమైన మార్గాలద్వారా పవిత్ర ఆశయం సాధన సాధ్యపడదని గాంధీజీ విశ్వసించారు. సమితి ఆదర్శాల సాధనలో ఈ సూత్రాన్ని దృష్టిలో వుంచుకోవలసిన అవసరం ఎంతైనా వున్నది.

"కౌలుదారుకు పూర్తి భద్రత కల్పించాలి"

చతుర్థ ప్రణాళికలో భూసంస్కరణల అమలుకు గట్టి కృషి జరగాలని పరిశీలక సంఘం సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 2—

చతుర్థ ప్రణాళికలో భూ సంస్కరణల అమలుకు తీవ్రమైన కృషి జరగాలని కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ పరిశీలక బృందం తన నివేదికలో నొక్కి చెప్పింది.

వ్యవసాయోత్పత్తిలో కౌలు విధానం జయప్రదం కావడానికి కౌలుదారుకు పూర్తి భద్రత వుండడం అవసరమని ఆ పరిశీలక బృందం తన నివేదికలో స్పష్టం చేసింది.

కౌలుదారుకు రక్షణ, సాగు చేసే రైతులు వ్యవసాయోత్పత్తి కార్యక్రమంలో పాల్గొనడంద్వారా వ్యవసాయోత్పత్తిని గణనీయంగా పెంచవచ్చునని పరిశీలక బృందం తన నివేదికలో స్పష్టం చేసింది.

కౌలుదారుల భద్రతకు చతుర్థ ప్రణాళిక మొదటి సంవత్సరంలో ఈ క్రింది చర్యలు గైకొనాలని ఆ కమిటీ సూచించింది.

రక్షణ దళాలలో పని చేస్తున్న వారి భూములు తప్ప మిగతా కౌలు భూములను కౌలుదార్లకు శాశ్వతం చేయాలని ఆ కమిటీ సూచించింది.

భూముల ఆక్రమ తొలగింపులకు శిక్ష విధించడానికి ఒక నిబంధన రూపొందించాలని కూడా ఆ కమిటీ సూచించింది.

భూ సంస్కరణలకు కౌలుదారుకు రక్షణ వుండడం అత్యంత ప్రధానమైనదని ఆ నివేదిక స్పష్టం చేసింది.. కౌలుదారుల హక్కులను క్రమబద్ధం చేయడం జరగాలని కూడా సూచించారు.

సాంఘిక వ్యయం దృష్టితో చూస్తే, 'ముఖ్యంగా ఎక్కువ దిగుబడి నిచ్చే విత్తనాల కార్యక్రమం జయప్రదం కావడం దృష్ట్యా అదనపు వ్యవసాయం ఆదాయాన్ని గ్రామీణ ప్రజానీకంలోని వివిధ వర్గాల మధ్య పంపిణీ చేయడానికి అధికప్రాధాన్యంకలదని ఆ కమిటీ సూచించింది.

పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లలో రైతులలో "జంటిల్‌మెన్ ఫార్మర్స్" అనే కొత్త వర్గం బయలుదేరిన దృష్ట్యా ప్రస్తుతం వున్న సాగుదార్లకు నష్టంలో మార్పులను వారు భూములను తీసుకొనడాన్ని ప్రోత్సహించరాదని ఆ నివేదికలో స్పష్టంచేశారు,

రాష్ట్రంలో కుంభవృష్టి సూచన

పూనా, అక్టోబర్ 2—వచ్చే 48 గంటలలో రాష్ట్రంలో భారీవర్షాలు పడే సూచనలున్నాయి.

శ్రీకాకుళం, విశాఖ తూర్పుగోదావరి జిల్లాలలో హెచ్చుగా వర్షం వుండవచ్చు.

పి.సి.సి. ఆఫీసువద్ద పాదరక్షల దొంగతనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 2— ప్రదేశ్ కాంగ్రెసు నేటి సాయంత్రం ఇక్కడ ఏర్పాటు చేసిన సమావేశ లో తమపాదరక్షలను పోగొట్టుకొన్న అరడజను మంది వ్యక్తులలో ఒక మంత్రి, ఒక జర్నలిస్టు కూడా వున్నారు.

గాంధీ శత జయంతి సందర్భంగా పార్టి రాజకీయ వారపత్రిక ప్రారంభోత్సవ సందర్భంగా పి.సి.సి. కేంద్ర కార్యాలయమైన గాంధీ భవన్‌లో ఈ సమావేశం జరిగింది.

వంద మందికిపైగా హాజరైన ప్రేక్షకులలో అయిదుగురు మంత్రులు, కాంగ్రెసు పార్టి పత్రికల ప్రెస్ పని వారు వున్నారు

ఈ సమావేశం అరగంటసేపు జరిగింది. సమావేశం ముగిసే రికి కనీసం ఎన్నోందు జతల పాదరక్షలు మాయమయ్యాయి.

లోకంతీరు

"దసరా మామూళ్ళగొడవ తగ్గిపోయింది ఇక మీరు అటకమీంచి దిగిరండి."

1968 అక్టోబర్ 3 గురువారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆశ్వయుజ శుద్ధ ద్వాదశి
ద్వాదశి: సా॥ 4.37 ధనిష్ట: ఉ॥ 9-00
వర్జ్యం: సా॥ 4-15 నుంచి 5.52 వరకు

• • •

1968 అక్టోబర్ 4 శుక్రవారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆశ్వయుజ శుద్ధ త్రయోదశి
త్రయోదశి: సా॥ 4.23 శతభిషం: ఉ॥ 9.17
వర్జ్యం: సా॥ 3-53 నుంచి 5-32 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

కారుణ్యమూర్తి

బౌద్ధ సిద్ధాంతాలకు మూలసూత్రం కారుణ్యం. గాంధీ సిద్ధాంతాలకు కూడా మూలసూత్రం కారుణ్యమే.

బౌద్ధకారుణ్యం మానవకోటికే పరిమితమైనది కాదు; సకల చరాచర జగత్తుకు విస్తరించినట్టిది గాంధీజీ కారుణ్యభావం కూడా అట్టిదే

బౌద్ధుల దేవతా పరంపరలో అవలోకితేశ్వరు డొక బోధిసత్త్వుడు జగత్తు సమస్తాన్ని కరుణాపూరిత వీక్షణాలతో అవలోకిస్తూ వుంటాడుకనుక ఆ బోధిసత్త్వునికి అవలోకితేశ్వరుడనే పేరు వచ్చింది "నీవుచేసిన పుణ్య కార్యాలకు నీకు నిర్వాణం ఇవ్వనున్నా"మని దేవతలు అవలోకితేశ్వరునికి చెప్పారట. ఆయన దాన్ని తిరస్కరిస్తూ "ఈ విశ్వంలో చిట్టచివరి అణువునకు సయితం నిర్వాణం సిద్ధించేవరకు నాకు నిర్వాణం అక్కరలేదు" అన్నాడట.

బౌద్ధపురాణ గాథలలోని అవలోకితేశ్వరునితో పోల్చదగిన మహావ్యక్తి గాంధీజీ ఆయన కారుణ్యభావం సమస్త విశ్వానికి ప్రసరించింది దానికి స్వదేశీయులు, పరదేశీయులు, ధనికులు, పేదలు, బలవంతులు, దుర్బలులు అనే భేదం లేనేలేదు ఆయన అందరిని సమానంగా ప్రేమించాడు అయితే ఆయన కృషి ఎక్కువగా సంఘవంచితులపట్ల, దీనులపట్ల, తాడితులు, పీడితులపట్ల జరిగింది అది సహజం కూడా

తాను లోకంలోని దరిద్రనారాయణుల ప్రతినిధినని ఆయన స్వయంగా చెప్పుకునేవాడు తనకు పునర్జన్మకలిగితే హరిజనుడుగా జన్మించగోరుతానని కూడా ఆయన చెప్పుకునేవాడు.

మహత్తరమైన ఈ మానవతావాదం గాంధీజీకి కేవలం ఒక ఆదర్శం మాత్రమేకాదు; సిద్ధాంతపరమైన విశ్వాసం మాత్రమే కాదు ఆయన తాను జీవితంలో ఆచరించలేనిది, ఆచరించనిది దేన్నీ ఇతరులకు బోధించేవాడే కాదు తనపై, తన జీవితంపై ముందుగా ప్రయోగించుకున్న తరువాతమాత్రమే ఆయన ఏదైనా ఒక సిద్ధాంతంగా, ఇతరులకు ఆచరణీయంగా ఉపదేశించేవాడు అందుచేతనే ఆయన ఉపదేశాలన్నీ జీవద్విశ్వాసాలుగా విలసిల్లాయి

గాంధీజీ కాదలచుకుంటే మహాభోగి కాగలిగినవాడే కాని, కోరి కోరి ఆయన దారిద్ర్యాన్ని వరించాడు తన దేశంలో అధిక సంఖ్యాకులు దారిద్ర్యపీడితులై వుండగా తాను భోగభాగ్యా లనుభవించడానికి ఆయన నిరాకరించాడు ఇతరుల దారిద్ర్యాన్ని ఆయన పంచుకోగోరాడు ఇందుకే ఆయన కొల్లాయిగుడ్డను మాత్రం ధరించి, బాహ్యాడంబరా లన్నిటిని విసర్జించాడు ఎక్కడకు వెళ్ళినా భంగీకాలనీలో నివాసంచేసేవాడు; భంగీపని సయితం చేసేవాడు అవలోకితేశ్వరునివలె అందరి సముద్ధరణ అయిన తర్వాతనే తన సముద్ధరణ అని ఆయన విశ్వసించేవాడు తన ఆశ్రమంలో ఒక కుష్ఠురోగికి స్వయంగా పుళ్లు కడిగి, ఉపచర్యలుచేసి, సాంత్వన వచనాలు చెప్పి ప్రబోధం కలిగించిన ఆ మహిమాన్విత కారుణ్యమూర్తిని పోల్చవలసింది గౌతమ బుద్ధునితోనే, ఏసుక్రీస్తుతోనే

గాంధీజీ శతజయంత్యుత్సవాలు ప్రారంభమైన ఈతరుణంలో ఆయన జీవితంలో పరమోత్కృష్టస్థాన మాక్రమించిన ఈకారుణ్యభావాన్ని మనం మననం చేసుకోవడం అవసరం ఆయన శతజయంత్యుత్సవాలు ఈఏడాది పొడుగునా మహాసంరంభంగా జరుగుతాయి ఆయన పేరును కొన్నివేల, లక్షలసార్లు మనం వినబోతున్నాము ఆడంబరాలతో, అట్టహాసంగా జరిగే ఆయన నామస్మరణ వెనుక ఆయన ఉపదేశాలు, వాటి ఆచరణప్రాధాన్యం మరుగున పడిపోయే ప్రమాదం వున్నది ఈ ప్రమాదం నుంచి మనల్ని మనం కాపాడుకోవాలి ఆయన ఉపదేశాల ఆవశ్యకత ఆయనతోనే అంతరించలేదని, వాటిని మన నిత్యజీవితాలలో అనుసరించవలసిన అగత్యం కలదని మనం గుర్తుపెట్టుకోవాలి.

భారతదేశ సముద్ధరణ, దాని అభ్యుదయందాని ప్రజలముఖ్యంగా అధిక సంఖ్యాకులైన "దరిద్ర నారాయణుల"—సముద్ధరణకంటె, అభ్యుదయం కంటె వేరుకాదు, ఆ సముద్ధరణ, అభ్యుదయాల సాధనకు మనల్ని మనం పునరంకితులం చేసుకున్నప్పుడే గాంధీజీ శతజయంతిపేరిట నేడు ప్రారంభమైన మహోత్సవాలకు సార్థక్యం.

"మహాత్ముని సందేశం మానవాళికి మార్గజ్యోతి"

స్వాతంత్రులు, స్వేచ్ఛాప్రియులు, న్యాయాభిలాషులు ఈ ప్రపంచంలో వున్నంతవరకు గాంధీజీ స్మరించబడుతూనే వుంటారు. మహాత్ముని వంటి మహనీయులు ఎప్పుడో కాని జన్మించరు. వారికి లభించే ప్రతిఫలం భావితరాలవారిపట్ల కృతజ్ఞత చూపడమే, మహాత్మాగాంధీ ఇండియాకేకాక మొత్తం ప్రపంచానికే ఎంతో సేవ చేశారు.

మహాత్మా గాంధీపేరు న్యాయానికి, ధర్మానికి పర్యాయపదమైపోయింది. ఆయన పేరు కోటానుకోట్ల పీడిత ప్రజలకు ఉత్తేజం కలిగించింది. వారికి స్వాతంత్ర్య జ్యోతిని చూపింది. ఈ ప్రపంచాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దడానికి ఆయన చేసిన కృషిని తలచుకుంటే, ఆయనకు మన మెంతో ఋణపడినామని తెలుసుకుంటాము.

అణ్వస్త్ర ప్రమాదం

మొత్తంమానవజాతినే నాశనంచేయగల అణ్వస్త్ర యుద్ధప్రమాదం ప్రపంచానికి భంగంకలిగిస్తున్న ఈ సమయంలో మహాత్ముడు బోధించిన సత్యాహింసలకు, ఇతరుల హక్కులను గౌరవించడానికి మరింత ఆవశ్యకత ఏర్పడింది. జాతి, మత, రాజకీయ సిద్ధాంతాలతో నిమిత్తం లేకుండా శాంతియుత

హెయిలీసెలాసీ
(ఇథియోపియా చక్రవర్తి)

సహజీవనం నేర్పాలనే సూత్రాన్ని ప్రపంచ ప్రజలందరు ఆమోదించకపోతే, శాంత్యభ్యుదయాలు సాధ్యంకావన్న విషయాన్ని ఎవ్వరు కాదనలేరు.

ఈ సూత్రాన్ని అర్థంచేసుకునే గాంధీజీ ఒకసారి ఇలా అన్నారు:

"సుస్థిర శాంతి అవకాశాలపై నమ్మకం లేకపోవడమంటే మానవ నైజంపైనే విశ్వాసం లేకపోవడమన్న మాట. లోగడ మనం అవలంబించిన పద్ధతులు విఫలమైనవంటే వాటిని అవలంబించిన వారిలో చిత్తశుద్ధి కొరవడ్డమే. అయితే, వారు ఈ లోపాన్ని ఇప్పుడు గ్రహించారని కాదు, నేటి మానవ జాతి నాయకులు తమ వద్ద వున్న మారణసాధనాల ప్రమాదాన్ని గుర్తెరిగి వాటిని పరిత్యజిస్తే సుస్థిర శాంతి సాధ్యం కాగలదు. అగ్రరాజ్యాలు తమ సామ్రాజ్యవాద వాంఛితాలను విడనాడనంత వరకు ఇది పూర్తిగా అసాధ్యం అత్యవిధ్వంసకరమైన ఆయుధాల పోటీకి ఈ రాజ్యాలు స్వస్తిచెప్పనంత వరకు. తమ కోర్కెలను ద్విగుణీకృతం చేయడం విరమించనంత వరకు తమ భౌతిక సంపదను పెంపొందించుకొనడం విడనాడనంత వరకు ఇది సాధ్యంకాదు."

ప్రపంచం నాశనం కాకుండా వుండాలంటే, మానవాళి అభ్యుదయం సాధ్యం కావాలంటే మహాత్మునివంటి మహాపురుషుల ఉద్బోధలను, హెచ్చరికలను అది పాటించాలి.

మంచిని చేయగోరేవారు స్వార్థపరులు కారని మహాత్ముడు అన్నమాటలు అక్షరాల వాస్తవం. ఇందుకు మహాత్ముని మించిన ఉదాహరణ లేదు కూడా.

ఇండియాలోను, దక్షిణాఫ్రికాలోను గాంధీజీ నిర్వహించిన స్వాతంత్ర్యోద్యమాలవల్ల పరిణామాలు కలిగాయి. ఆయన బోధలు ప్రపంచమంతటా ఆదరించబడుతున్నాయి. మన స్వేచ్ఛావ్యవస్థకు అవి పునాదిరాళ్ళు అయ్యాయి.

గర్వకారకుడు

తన జీవితకాలంలో మానవాళికి అంతగా మేలు చేసిన మహనీయుని కలిగివున్నందుకు ఇండియా గర్వించాలి. "మానవాళి సేవకు తన శరీర పరిత్యాగం" చేయడానికి మానవుడు సిద్ధమైతే, అతడు సర్వాన్ని త్యజించి, సమగ్రమైన ప్రేమను హర్షించగల"డన్న సూత్రానికి ఆయన తననుతానే అంకితం చేసుకున్నారు.

మహాపురుషులకు మరణం లేదు. వారి కృషి సజీవంగా వుండిపోతుంది. కాబట్టి మహాత్మా గాంధి మనమధ్య నేడు లేకపోయినా, మానవాది సంక్షేమానికి ఆయన చేసిన మహిమాన్విత కృషి మనలో పెద్దవారికి, చిన్నవారికి, వృద్ధులకు దెనందిన జీవితంలో సజీవ స్మృతిగా మిగిలిపోతుంది. (గాంధి పీస్ ఫౌండేషన్ వారి "మహాత్మా గాంధి—హండ్రెడ్ ఇయర్స్" అన్న గ్రంథం నుంచి)

1947 డిసెంబరులో న్యూఢిల్లీలో బర్మీస్ ప్రధాని ఉ నూతో సంభాషిస్తున్న గాంధీజీ

1940లో భంగీ కాలనీలో గాంధీజీ

మతాల లక్ష్యం మనుషులను వేరు చేయడమా?

ప్రకృతిలోనే మనకు కనిపించే అతవంమైన వైవిధ్యంలో - భిన్నత్వంలో అంతర్వాహివిగా మౌలికమైన ఏకత్వం వున్నది. ఈ సహజలక్షణానికి మతాలు అవవాదంకావు ఈ సమైక్యతను శీఘ్రంగా గుర్తించేట్టు చేయడానికే మానవులకు మత ప్రబోధం జరిగింది. మతాలను వారికి ప్రసాదించింది. భిన్నత్వంలో ఏకత్వాన్ని గుర్తించడానికే, క్రైస్తవమతం, హిందూ మతం ప్రపంచంలో ఇంకా అనేక ఇతర మతాలను గురించి జాగ్రత్తగా పరిశీలిస్తున్నప్పుడు ఈ మతాలన్నింటిలో ఎంతో వైవిధ్యం వున్నప్పటికీ వాటిలో ప్రాతిపదిక సమైక్యత - సత్యం, వాస్తవికత - నాకు గోచరించాయి.

మతాలు మానవులలో ఒకరి నుంచి ఒకరిని వేరుపరచి వారిలో విభేదాలు కల్పించడానికి ఉద్దేశించినవికావు, మతాలు మానవులు అందరిని సమైక్యం చేయడానికి, వారిలో దృఢమైన అనుబంధం కల్పించడానికి ఉద్దేశించబడినవి, కాని ఈ నాడు

మహాత్మాగాంధి

వాటికి అపార్థాలు కల్పించడంవల్ల తప్పుడు వ్యాఖ్యానాలు చేయడంవల్ల మతాలే కల్లోలాలకు, ఆందోళనలకు, సంక్షోభాలకు ప్రబల కారణంకావడం విజఁగా దురదృష్టకరం. అన్నిమతాలలోనూ అంతర్వాహివిగా ప్రాతిపదికగా ఉన్న ఏకత్వం ప్రకటితం చేయడం సవ్యం, యుక్తం కూడాను. ఈ అంశం గుర్తించడానికి ఒక ప్రబలమైన, ప్రధానమైన సాధనంకావాలి. సత్యహింసలే ఇందుకు అన్ని విధాలా అనువైన సాధనం ఇందుకు అనుగుణమైన దృక్పథం ఇది. ఈ సమ్యక్ దృక్పథంఅలవర్చుకొని ఏదైనాఒక మతం తాలూకు సిద్ధాంతాలను జాగ్రత్తగా పరిశీలించినప్పుడు ఆ మతానికి ఇతర మతాలకు మధ్యగల దగ్గర పోలికలు గుర్తించడానికి సులభంగా వీలు అవుతుంది. చెట్టు ఆకులవంక చూచినప్పుడు అవి పరస్పరం భిన్నమైనవిగా కన్పిస్తాయి. కాని ఆ చెట్టు బోడెదవంక చూచినప్పుడు అవి ఒకదానికంటె మరొకటి భిన్నమైనది కాదని - స్పష్టం అవుతుంది. మతాల విషయంలోనూ అంతే. మౌలికమైన ఈ సమైక్యతను, ఈ ఏకత్వాన్ని, ఈ పరుపాన్ని సమంగా గుర్తించనిదే మతం పేరిట జరిగే యుద్ధాలు, వచ్చే సంక్షోభాలను అరికట్టడానికి వీలుపడదు

భగవంతుడు ఒక్కడే వుంటే మతం కూడా ఒక్కటే వుండవద్దా? ఇది చాలా విచిత్రమైన ప్రశ్న. ఒక మహావృక్షానికి అనేకవేల, లక్షల ఆకులు వున్నట్టుగానే భగవంతుడు ఒక్కడే అయినా ఎంతమంది స్త్రీ పురుషులు వున్నారో అన్ని మతాలు ఉన్నాయి. వీటి కన్నింటికి మూలంఒక్కటే. మనం వివిధ ప్రవక్తలను అనుసరించడం వల్ల ఈ నగ్నసత్యాన్ని గుర్తించటం లేదు. పైగా ఎంతమంది ప్రవక్తలున్నారో అన్ని మతాలు వున్నట్లు చెప్పుకొంటాం. వాస్తవానికి నేను హిందువునని విశ్వసిస్తున్నప్పటికి మిగతా హిందువులు అందరూ లేదా కొందరు అనుసరిస్తున్న పద్ధతిలో నేను భగవంతుని ధ్యానించడంలేదని నాకు తెలుసు.

ఒక మతం మరో మతంకంటె గొప్పదని భావించడం తప్పని నేను మరోసారి హెచ్చరిస్తున్నాను.

భగవంతునిపట్ల భయం, భక్తి, విశ్వాసం, వినయం, విధేయత కలవారికి అన్నిమతాలు మంచివే, వారికి అన్నిమతాలు సమానమే. కాని వివిధ మతాదారాలు అనుష్ఠించేవారు మాత్రమే ఒకరితో ఒకరు తగువులాడుకొంటారు. పరితంగా ఆయా మతాలను తిరస్కరిస్తారు.

హిందూ-మహమ్మదీయ సమైక్యతా సాధనకు మహమ్మదీయులు ఇతరుల మతంపట్ల వారికామతంపట విశ్వాసం వున్నంతకాలం సహనం చూపడం అవసరం. ఏదో సుగుణంలాకాక, ఏదో ఒక విధానంలా కాక సహజంగా తమతమ విశ్వాసాలలో భాగంగా, సిద్ధాంతాలలో ఒకటిగా భావించి. వారు ఇలా సహనం చూపవలసి ఉన్నది. ఇదే విధంగా హిందువులు కూడా ఇతరుల మతంపట్ల సహనం చూపాలి. వారికి ఇతరుల మతం ఎంత ఎబ్బెట్టుగా, గిట్టనిదిగా, విరుద్ధంగా కన్పించినా వారు ఈ విధమైన సహనం చూపాలి. ప్రస్తుత సమయంలో కావలసింది అందరిదీ కలిసి ఒకే మతం కాదు. వివిధ మతాలను అనుసరించే వారి మధ్య పరస్పర సహనం, మన్నన కావాలి. మనం భిన్నత్వంలో ఏకత్వం సాధించవలసి ఉన్నది. ప్రాచీన సంప్రదాయాలను, వారసత్వం తాలూకు ప్రభావాలను, వాతావరణాది పరిస్థితులను రూపుమాపడానికి చేసే ఏ ప్రయత్నం అయినా పరే విఫలం కాకతప్పదు. అంతేకాదు, అటువంటి ప్రయత్నం కేవలం అవివేకమైన పని. వివిధ మతాల మూలసిద్ధాంతం—వాటి అంతర్యం ఒకటే. కాని, దానికి వివిధ రూపాలు కల్పించబడినాయి. ఇలా వచ్చిన మతాలు ఎప్పటికీ ఉంటాయి. ప్రాజ్ఞులైన వారు బాహిరమైన రూపభేదాలకు ప్రాముఖ్యం ఇక్కడ వాటి అంతర్యాన్ని—మూలసిద్ధాంతాన్ని సమంగా గుర్తిస్తారు.

భారతదేశం సువిశాలమైనది, భారతజాతి ఉదాత్తమైనది. ప్రజలలో వివిధ సంస్కృతులు కనిపిస్తాయి. ఈ వివిధ సంస్కృతులు పరస్పర పరిపోషకంగా ఉంటూ, ఒకదానికొకటి అనుగుణంగా పరిణామం చెందుతూ ఒకదానిలో ఒకటి విలీనం అవుతున్నాయి. ఈ సంస్కృతీ సమ్మేళనం పూర్తి కావడానికి మరికొంతకాలం పేచి ఉండవలసివస్తే నేను వేచి ఉండవలసిందే. ఇలా విభిన్న సంస్కృతుల మేలు కలయిక నా జీవితకాలంలో పూర్తి కాకపోవచ్చు. ఇందుకు ఎంతకాలం పడుతుందో అంత కాలం వేచి ఉండవలసిందే. సమయం అన్నమైనప్పుడు కార్యసిద్ధి కలుగుతుంది. నాకు ఆ విశ్వాసం ఉన్నది. ఆ విశ్వాసంతో నేను నిశ్చింతగా ప్రాణాలు విడవడానికి సిద్ధమే. ఇందుకు నేను ఏ విధమైన ఆటంకం కలిగించలేదని నాకు సంతృప్తి.

పశ్చిమగోదావరి, గుంటూరుజిల్లా రైతు సదస్సులు

బాపట్ల, అక్టోబరు 2 — అక్టోబరు మూడవ తేదీన ఏలూరులో పశ్చిమగోదావరి జిల్లా రైతుసదస్సు, బాలగవ తేదీన గుంటూరులో గుంటూరుజిల్లా రైతుసదస్సు జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి పార్లమెంటారని, ఆంధ్రప్రదేశ్ రైతు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వి. ఎల్. సుందరరావు తెలియజేశారు.



గాంధీజీ ప్రతిదినం ఉపయోగించిన కొన్ని వస్తువులు

"బాధ్యతలు నిర్వహిస్తే హక్కులు అవే వస్తాయి"

—మహాత్ముని అభిప్రాయం

"అహింసా" సిద్ధాంతంపై ఆధారపడిన స్వరాజ్యంలో ప్రజలు తమ హక్కులను తెలుసుకొనవసరంలేదు. అయితే వారు తాము నిర్వర్తించవలసిన పనులేమిటో గ్రహించడం అవసరం. కర్తవ్యం నిర్వహించినపుడు హక్కులు యేర్పడకపోవడం అంటూ వుండదు. తమ కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహించినపుడు సమకూరిన హక్కులే సరియైన హక్కులు అవుతాయి. కాబట్టి తమ దేశానికి సేవ చేసినవారికి మాత్రమే పౌర స్వత్వపు హక్కులు సంక్రమిస్తాయి. తమకు సమకూరిన హక్కులకు వారు మాత్రమే న్యాయం సమకూర్చగలుగుతారు,

కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహించడంతో హక్కులు సమకూడిన ప్రజలు వాటిని దేశానికి సేవ చేయడానికి వినియోగిస్తారుకాని, స్వంత ప్రయోజనాలకు ఉపయోగించరు. వ్యక్తుల స్వరాజ్య సమష్టి రూపమే ప్రజల స్వరాజ్యం. ఆయా వ్యక్తులు పౌరులుగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించనపుడే అటువంటి స్వరాజ్యం లభిస్తుంది ఆ స్వరాజ్యంలో ఎవరూ తమ హక్కులను గురించి ఆలోచించరు. కర్తవ్యాన్ని మరింత మెరుగ్గా నిర్వర్తించడానికి వారికి అవసరమైనపుడు అవి సమకూరుతాయి.

ధర్మాన్ని సక్రమంగా నిర్వర్తించినపుడే తగిన హక్కులు సమకూరుతాయి, అవి దండగా, ప్రపంచ పౌరులుగా మనం మన కర్తవ్యాన్ని నిర్వర్తించినపుడే ఈ ప్రపంచంలో నివసించడానికి మనకు హక్కులు యేర్పడుతుంది. దీని ప్రకారం మనం పురుషులు స్త్రీలు నిర్వర్తించవలసిన కర్తవ్యాలను వివరించడానికి, ప్రతి హక్కునూ ప్రథమంలో నిర్వర్తించవలసిన కర్తవ్యంతో ముడిపెట్టడానికి సులభమౌతుంది.

నిర్వహించవలసిన కర్తవ్యాలు లేకుండా ప్రతి ఒక్కరూ హక్కుల కోసమే పట్టుబడితే గందరగోళ పరిస్థితి యేర్పడుతుంది.

హక్కుల కోసం పట్టుపట్టకుండా ప్రతి ఒక్కరూ తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తే మానవాళిలో వెంటనే క్రమవర్తితి యేర్పడుతుంది. పాలించే హక్కు రాజులకు భగవంతుడు ఇచ్చిందనీ, తమ యజమానుల యెడల గౌరవమర్యాదలు కలిగి వారికి అణిగి మణిగి ప్రవర్తించడం రైతుల విధి అని చెప్పే సిద్ధాంతం ఏదిలేదు.

వారు ధైర్యవంతులై ఎదిరించిగాని, లేక ఏరికి ఎందలుగా అణిగి మణిగి వుండిగాని మరణించవచ్చు. అయితే ఆ కొద్దిమంది సంతృప్తికరమైన సక్రమ వర్తితి జీవితాన్ని యేర్పాటు చేయలేదు అందుచేత, కర్తవ్య నిర్వహణకు హక్కులకు గల సంబంధమేమిటో గ్రహించడం అవసరం. సక్రమంగా కర్తవ్యం నిర్వర్తించడం మూలంగా సంక్రమించినట్టి హక్కులు

1940లో భంగీ కాలనీలో గాంధీజీ

గాంధీజీతో రాజాజీ స్వప్న సంవాదం

మద్రాసు, అక్టోబరు 2— శ్రీ సి. రాజగోపాలాచారి గాంధి శతజయంతి ఉత్సవాల ప్రారంభం సందర్భంలో "స్వరాజ్య" పత్రికలో వ్యాసం వ్రాస్తూ నేటి దేశపరిస్థితి అధ్వాన్నంగా వున్నట్టు పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితి పట్ల రాజాజీ తీవ్ర ఆవేదనను, ఆందోళనను వ్యక్తపరచారు.

"ఎవరి ముఖాన సంతోషం, సంతృప్తి మచ్చుకైనా కానరాని తరుణంలో, దేశ రాజకీయాలు, ఇతర వ్యవహారాలు అధ్వాన్నంగా మారిన సమయంలో గాంధి శతజయంతి ఉత్సవం వచ్చింది. అంతర్జాతీయ వ్యవహారాలు సయితం మున్నెన్నడు కలిగించనంతటి అశాంతంగాన్ని కలిగించాయి." అని రాజాజీ ఆ వ్యాసంలో వివరించారు.

మహాత్ముడు తనకు కలలోకి రావి రోజంటూలేనని ఆయన పేర్కొంటూ, గాంధీజీతో తనకు జరిగిన స్వప్న సంవాదాన్ని, రాజాజీ ఈ విధంగా పేర్కొన్నారు.

రాజాజీ: బాపూ దేశ వ్యవహారాల నిర్వహణ భారాన్ని తిరిగి స్వీకరించి పరిస్థితిని చక్కదిద్దుతావా?

గాంధీజీ: ఆ బాధ్యత స్వీకరించడం నా వల్లగాని పని, పరిస్థితిని నేను కూడా సరిదిద్దలేను, నేను ఆశించినదానికి అంతా విరుద్ధంగా జరిగిపోయింది. ఈ వ్యవహారం చాలదూరం నడిచింది. ఈ తరుణంలో పరిస్థితిని సరిదిద్దడం నావల్ల కాదు.

రాజాజీ: కాదు కాదు. ఈ భారాన్ని మీరు స్వీకరించక తప్పని పరిస్థితి ఏర్పడుతుందనుకోండి, అప్పుడు మీరు ఏమిచేస్తారు?

గాంధీజీ: మీరన్నట్లు ఆ విధంగా పరిస్థితిని చక్కదిద్దే బాధ్యతను నేను స్వీకరింపవలసివస్తే అర్థశతాబ్దంక్రితం బ్రిటిష్‌వారికి వ్యతిరేకంగా నేను ఎట్టి

కలిగివుండవలసినవి కావని నేను చెప్పి సాహసిస్తాను, తనకర్తవ్యాన్ని తాను నిర్వర్తించకుండా తండ్రి తన పిల్లలు తనకు లొంగి వుండాలని కోరితే, వారిలో అతని యెడల అసహ్యభావాన్ని పెంపొందించినవారే అవుతాడు.

కర్తవ్య నిర్వహణ నుంచి మాత్రమే హక్కులు సంక్రమిస్తాయి. మనందరం మన కర్తవ్యాన్ని నిర్వర్తించినట్లయితే, హక్కులను పొందడం కష్టం కాదు, కర్తవ్యాన్ని నిర్వర్తించక కూడా వదిలేసి హక్కులకోసం పాకులాడితే, అవి కొరివి దయ్యాలవలె తప్పించుకుపోతాయి. వాటి కోసం మనం తాపత్రయపడుతున్న కొలదీ అవి మనకు దూరమౌతుంటాయి. "పని చేయడం నీవంతు, ఫలితం వదిలెయి" అని కృష్ణ భగవానుడు చెప్పిన మాటల సారాంశం కూడా ఇదే, పని అన్నది కర్తవ్యం. ఫలితం హక్కు.

తమ కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వర్తించిన వారికి హక్కులు వాటంతటవే సమకూరుతాయి. తన కర్తవ్యాన్ని నిర్వర్తించే హక్కు కొరకే ప్రతికితే బ్రతకాలి. వస్తే దావాలి. ధర్మబద్ధమైన హక్కులన్నీ దానిలోనే ఇమిడి వున్నాయి.

నేను చెప్పే "సత్యాగ్రహ" సూత్రాన్ని కూడా నిర్వర్తించవలసిన కర్తవ్యాన్ని అందుండే సంక్రమించే హక్కులను గ్రహించినపుడే తెలుసుకో వీలౌతుంది.

అహింస అన్నది వ్యక్తిగత పద్ధతిగం మాత్రమే కాదని నేను భావిస్తాను, ఇది సాంఘిక నీతి కూడా. ఇతర సద్గుణాలవలెనే దీన్ని కూడా అలవరచుకోవాలి. ప్రజలు దీన్ని పాటిస్తే సంఘంలో దాలా వరకు క్రమవర్తితి ఏర్పడుతుంది దీన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా అనువర్తించాలనే నేను కోరేది.

మన లక్ష్యసాధనలో మనం ఎంతవరకు పురోగించగలుగుతామో అంతమేరకు మనకు సంతృప్తి, సౌఖ్యం సమకూరుతుంది. అహింసా సూత్రాలపై ఆధారపడిన సంఘాన్ని ఏర్పాటు చేయడంలో అంతమేరకు మనం సహాయపడిన వారమౌతాము

గాంధీ జీవితంపై రోమా రోలా గ్రంథం

ప్రచురించాలని కేంద్ర సాహిత్య అకాడమీ నిర్ణయం

న్యూఢిల్లీ అక్టోబర్ 2— నోబుల్ బహుమతి గ్రహీత ప్రసిద్ధ రచయిత శ్రీ రోమా రోలా స్పీడు చరిత్రను 1920 నుంచి ఆయన మరణం వరకు గాంధీకి సంబంధించిన విషయాలను సేకరించి ఒక గ్రంథంగా ప్రకటించాలని కేంద్ర సాహిత్య అకాడమీ నిర్ణయించింది.

ఈ భాగాన్ని రోమా రోలా గాంధీజీ జీవితం మొదట దశాబ్దాలపై రచించిన గ్రంథాన్ని కలిపి ప్రచురించి "గాంధీ గురించి రోమన్ రోలాండ్" అన్నపేరు పెడతారట.

టాల్‌స్టాయ్ ఇండియా అన్న రష్యన్ గ్రంథాన్ని ఇంగ్లీషులోనికి అనువదించి ప్రచురించడానికి కూడా కేంద్ర సాహిత్య అకాడమీ నిర్ణయించింది

"ఇండియన్ సాహిత్య నిర్మాతలు" అన్న విషయంపై గ్రంథాలను అకాడమీ ప్రచురిస్తున్నది. ఈ గ్రంథాలలో వివిధ భాషలలోని ప్రసిద్ధ రచయితల పరిచయం వుంటుంది.

తూర్పు యూరప్ దేశాలలోని సాహిత్యాల నుంచి ఎన్నికచేసిన కొన్ని గ్రంథాలను ఇండియన్ భాషలలోనికి అనువదించి ప్రచురించాలని కూడా అకాడమీ నిర్ణయించింది.

తిరుపతిలో విమానాశ్రయం

తిరుపతి, అక్టోబర్ 2— తిరుపతిలో విమానాశ్రయం నిర్మించడం పూర్తిఅయిన తరువాత వచ్చే సంవత్సరంలో ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థ మద్రాసు-బెంగుళూరు-హైదరాబాద్‌లను కలుపుతూ తిరుపతికి ఒక సర్వీసును ప్రారంభిస్తుంది.

ఈ సర్వీసును ప్రారంభించినట్టయితే వచ్చే రాబడిలో నష్టం ఎంత వుండగలదని భావించబడుతున్నదో తెలియజేయవలసిందని, అందువలన దేవస్థానంచే నష్టం భర్తీ జరుగగలదని ఎయిర్‌లైన్స్ సంస్థకు తిరుపతి దేవస్థానం తెలియజేసింది.

విమానాశ్రయ నిర్మాణానికి దేవస్థానం పదిహేను లక్షలు తమ వాటా ప్రకటించింది. దీని నిర్మాణానికి 33 లక్షలు అవుతుందని అంచనా వేయబడింది. రాష్ట్ర ప్రభుత్వం రెండు వందల ఎకరాలు కేటాయించింది. అంతే కాకుండా ఆప్రోచ్ రోడ్లకు హామీ ఇచ్చింది.

అవకాశాన్ని బాగా ఉపయోగించుకొనవలసిందని నిర్మాణం వెంటనే ప్రారంభించమని కేంద్ర నీటి పారుదల మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు దేవస్థానానికి ఒక లేఖ వ్రాస్తూ అందులో సలహా ఇచ్చారు.

ప్రకటన

కుటుంబ నియంత్రణ పక్షోత్సవం

ఈ క్రింది పోటీలకు తమ తమ రంగాలలో అర్హులైన వారినుంచి ఎంట్రీలు కోరబడుచున్నవి.

నాటికలు :

కథావస్తువు : ప్రముఖంగా తల్లులను ప్రస్తావిస్తూ చిన్నకుటుంబం వలన లాభాలు భావ. తెలుగు ఉర్దూ.

బహుమతులు. మొదటి బహుమతి రు 200, 2 వ బహుమతి రు. 150, ఉర్దూ రు 200.

తెలుగులో సీరియల్ కథలు, పీచర్ వ్యాసాలు

అంశం : "చిన్న కుటుంబ ఎర్థతి"

కంటెంట్స్ - డెమి అక్టోవ్ పేజులో నాలుగు పేజీలు అచ్చులో

బహుమతులు . మొదటి బహుమతి అయిదువందలు, 2వ బహుమతి 200, ఉత్తమ సీరియల్ కథ అయిదు వందలు

మూడు రంగులో పామ్‌టూన్స్‌తో (కుటుంబ నియంత్రణపై వ్యంగ్యచిత్రాలు) బాటు ఉచితమైన వివాదాలు

అంశం కుటుంబ నియంత్రణం వలన కుటుంబానికి కలిగే లాభాలు ఉచితమైన శీర్షికలతోగాని లేక పేరెగాని పంపవలెను ఎది చిత్రాలుగల ఒక సెట్టు ఎంట్రీగా ఎరిగ బింపబడును.

మొదటి బహుమతి 250, 2 వ బహుమతి 200, 3 వ బహుమతి 150.

పోస్టర్ల రూపకల్పనకు పోటీ (మూడు అంగుళాలలో)

అంశం : చిన్న కుటుంబం . అందువలన లాభాలు

సైజు - 30 × 20 అంగుళాల కలుపున

ఎంట్రీలు మందమైన డ్రాయింగ్ పేపరు పైన; తగిన మౌంట్‌తోను, ఉచితమైన వివాదంతోను వుండాలి.

బహుమతులు : మొదటి బహుమతి 250 2 వ బహుమతి 200, 3 వ బహుమతి 150, 4 వ బహుమతి 100

ఎవరైనా ఎన్నియైనా ఎంట్రీలను పంపవచ్చును.

ఎంట్రీలు సన్నిటిని ఉత్తమమైనవేవో నిర్ణయించడానికి ఆయా రంగాలకు సంబంధించినవారిచే ఎన్నికచేయబడితాయి ఇందుకొనుమే నిర్ణేతలు ప్రత్యేకించి నియమించబడ్డారు.

అన్ని ఎంట్రీలు స్వీకరించడానికి చివరితేది అక్టోబరు 20. ఎంట్రీలను జాగ్రతగా ప్యాక్ చేసి ఈ క్రింది చిరునామాకు పంపవలయును.

"స్టేట్ ఫామిలీ ప్లానింగ్ బ్యూరో" వెంకటరామరెడ్డి వుమెన్స్ కాలేజి ఎక్కున బర్కత్‌పురా. హైదరాబాద్—27

బహుమతులకు ఎన్నికకాని ఎంట్రీలను తిప్పిపంపడానికి తగినన్ని స్టాంపులు అంటించిన బాక్సు కవరును పంపవలెను. లేక స్వయంగా కూడా తీసుకోవచ్చును.

ఇతర వివరాలకు పై చెప్పిన చిరునామాగల ఆఫీసులో తెలుసుకోవచ్చును.

ఫర్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ & హెల్త్ సర్వీసెస్
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

ప్రకటన

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

బి. ఎ ఎస్ ei . ఎగ్జామినేషన్ 1968. బి. ఎ. ఎస్. etc (రిటేల్డు ఇవి/ఎస్ ఎస్ సి ఆఫీసర్స్) ఎగ్జామినేషన్ 1968

బి ఎ ఎస్. ఇటిసి ఎగ్జామినేషన్ 1968 బి ఎ. ఎస్. ఇటిసి. (రిటేల్డు ఇవి/ఎస్. ఎస్ సి ఆఫీసర్స్ ఎగ్జామినేషన్స్ 1968. 1968 అక్టోబరు నాలుగవ తేదీ ఉదయం 10.30 గంటలకు ప్రారంభమవుతాయి. మొదటి రెండురోజుల పరీక్షలకు ఈ క్రిందివిధంగా టైంటేబుల్ వుంటుంది

	ఉదయం	సాయంత్రం
4-10-1968	10.30 నుంచి 1.30	3.00 నుంచి 6 00
	వ్యాసరచన	జనరల్ ఇంగ్లీషు
5-10-1968	జనరల్ నాలెడ్జి	ఇండియన్ హిస్టరీ

ప్రవేశానుమతి ఇచ్చిన అభ్యర్థులకు అడ్మిషన్ సర్టిఫికెట్లను, ప్రవేశానుమతి ఇవ్వనివారికి రిజెక్షన్ లెటర్సు సకాలంలో రిజిష్టర్ పోస్టుద్వారా పంపడమయినది.

తంతి తపాలా సౌకర్యాలకు ఏర్పడిన పాక్షిక ప్రతిష్టంభనవల్ల, పరీక్షలకు అనుమతిస్తూ కొందరు అభ్యర్థులకు ఎంపిన ఆజ్ఞలు లేదా టెలిగ్రాములు సమయానికి చేరకపోయే అవకాశం వున్నది. అటువంటి అభ్యర్థులు 1968 అక్టోబరు మూడవతేదీ ఆయా కేంద్రాలకు వెళ్ళి టైమ్‌టేబుల్ గురించి, ప్రతిరోజు పరీక్ష జరిగే స్థలం గురించి కేంద్రం సూపర్వైజర్లను అడిగవలసినదిగా సహాయివ్వడమైనది ప్రతి కేంద్రంవద్ద పరీక్షలకు అనుమతింపబడిన అభ్యర్థుల లిస్టు కూడా సూపర్వైజర్ల వద్ద వుంటుంది. తమవద్ద వున్న లిస్టులలో పి అందరు అభ్యర్థులకు అభ్యర్థుల గుర్తింపుకు సంబంధించి పూర్తిగా సంతృప్తిపడిన తరువాత పరీక్షలకు కూర్చునేందుకు అనుమతించడానికి సూపర్వైజర్లకు అధికారం యివ్వబడింది. కమీషన్ జారీచేసిన ఆయా అడ్మిషన్ సర్టిఫికెట్లలో నిర్దేశించబడిన షరతులకు లోబడి అడ్మిషన్ సర్టిఫికెట్లతోపాటు వున్న నోటీసులో పి సూచనలు పరిశీలించి మాత్రమే సూపర్వైజర్లు అనుమతి యివ్వాలి. పరీక్ష జరిగే ప్రతి కేంద్రంవద్ద ఈ నోటీసు నకలు ప్రదర్శించబడుతుంది.

1968 అక్టోబరు నాలుగవ తేదీ పరీక్షజరిగే స్థలాలు ఈక్రింద యివ్వబడినవి.

అహ్మదాబాద్ — జార్జి హాల్, గుజరాత్ కాలేజి.

అలహాబాద్—(i) లోర్నిహిల్ రోడ్డు స్టాన్లీ రోడ్డులకు వున్న ఉత్తరప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఎగ్జామినేషన్ హాలు, రిక్రియేషన్ హాలు.

(ii) మహాత్మాగాంధి మార్గ్‌లో పి పి. ఎ. పి. ఇంటర్ కాలేజి.

బెంగుళూరు — విధాన సౌధ

భోపాల్ — గాంధీ మెడికల్ కాలేజి

బొంబాయి — మాట్‌గావన్ నజ్‌దిక్ రోడ్డులో విక్రీకర్‌భవన్ (తొమ్మిదవ ఫ్లోర్, లోని మహారాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌వారి ఎగ్జామినేషన్ హాలు.

కలకత్తా—( ) 9/1 B. మహాత్మా గాంధీరోడ్డు (సీల్డా రైల్వేస్టేషన్ దగ్గర) ఎస్సిసు బెంగాల్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌వారి ఎగ్జామినేషన్ హాలు.

i) బాలీగంజ్ గవర్నమెంట్ హైస్కూలు, 38/2 బెల్టాలా రోడ్డు.

ii) హరేస్కూలు 87 కాలేజీ స్ట్రీట్

కటక్— రావెన్‌షా కాలేజి

ఢిల్లీ— i) యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఎగ్జామినేషన్ హాలు, షాజహాన్ రోడ్డు న్యూఢిల్లీ

ii) సర్దార్ పటేల్ విద్యాలయ, లోధి ఎస్టేట్‌రోడ్డు, నెం, 3 న్యూఢిల్లీ.

హైదరాబాద్— సిటి కాలేజీ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టువద్ద

జైపూర్— i) ఎగ్జామినేషన్‌హాలు, క్రిషిభవన్, రాజస్థాన్ సెక్రటేరియట్ దగ్గర

ii) హ్యూమానిటీస్‌హాలు రాజస్థాన్ యూనివర్సిటీ కేంపస్.

మద్రాసు— i) యూనివర్శిటి ఎగ్జామినేషన్‌హాలు. చెరీనా.

i) చింతాద్రిపేట బాలుర హైస్కూలు. చింతాద్రిపేట.

iii) న్యూ ఎగ్జామినేషన్‌హాలు. ఆఫీస్ ఆఫ్ ది కమీషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్, కాలేజిరోడ్డు మంగంబాకం,

నాగపూర్— i) నాగపూర్ యూనివర్శిటి మెయిన్ బిల్డింగ్, రవీంద్రనాథ్ టాగూర్ మార్గ్

ii) నాగపూర్ యూనివర్శిటి లైబ్రరి బిల్డింగ్, నార్త్ అంబాజారి మార్గ్,

పాటియాలా— i) సెంట్రల్ స్టేట్ పబ్లిక్ లైబ్రరీ.

ii) స్టేట్ కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్.

iii) మహేంద్రా కాలేజి

iv) గవర్నమెంట్ మల్టీపర్పస్ హయ్యర్ సెకండరీ స్కూలు.

పాట్నా— i) సైన్సు కాలేజి,

ii) యూనివర్శిటి సెనేట్‌హాలు.

iii) న్యూ జిమ్నాషియం, పాట్నాకాలేజి

షిలాంగ్— i) షిల్లాంగ్ గవర్నమెంట్ హైస్కూలు, మోఖార్

ii) ఎగ్జామినేషన్‌హాలు సెంట్ ఆంథోనీస్ కాలేజి.

త్రివేంద్ర—యూనివర్శిటి కాలేజి

davp 560(28)/68

'గాంధీజీ బోధనలను గుడ్డిగా అనుసరించరాదు'

మహాత్ముని సిద్ధాంతాలను తరచి తరచి చూడాలని రాష్ట్రపతి ఉద్బోధ

నూతన సమాజ వ్యవస్థనిర్మాణానికి జాతిపిత ప్రబోధమే శరణ్యమని వివరణ

న్యూఢిల్లీ. అక్టోబర్ 2—

"గాంధీ బోధనలను గుడ్డిగా అనుసరించవలసిందిగా నేను కోరడం లేదు అయితే మహాత్ముని సిద్ధాంతాలను మరింత లోతుగా పరిశీలించి అర్థం చేసుకొనడానికి తీవ్ర కృషి జరిగాలని మాత్రం నేను కాంక్షిస్తున్నాను" అని రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ నిన్న ఆకాశవాణిద్వారా గాంధి శతజయంతి సంవత్సరారంభమైన తరుణంలో జాతి నుద్దేశించి ప్రసంగిస్తూ అన్నారు.

రాష్ట్రపతి ప్రసంగం పూర్తిపాఠం

"మహాత్ముని గురించి నేను ఇతరులకంటె మరింత స్వేచ్ఛగాను, విశ్వాసంతోను మాటాడగలననే భావిస్తున్నాను గాంధీజీ ఈ దేశంలో జీవించారు మాటాడారు, వ్రాశారు, దాదాపు అర్ధదశాబ్దం పాటు అహోరాత్రులు నిర్విరామంగా కృషిచేశారు

భారతదేశంలోనే ఆయన ఒక హంతకుని బుల్లెట్లకు గురై నేల కూలినప్పుడు ఆయన రక్తం ఈ గడ్డలో ఇంకిపోయింది.

తన మాతృదేశ ప్రజలలో శాంతి సామరస్యాల సాధనకు మహాత్ముడు ఆత్మత్యాగం చేశారు.

ఆయన మహత్యం అసమానజ్యోతిగా వెలుగొందుతున్నది

'మానవ కుటుంబం ఒక్కటేనని అవిభాజ్యమైనదని నొక్కివక్కాణించారు గాంధీజీ కూడా నిజానికి ఒక్క భారతీయుడే కాదు ఆయన ఒక్క భారత దేశానికి చెందినవారే కాదు మనకు తెలిసిన నాగరికతలు, సంస్కృతులలో ప్రభవించిన ఉన్నత విలువలను తనలో తాను చేసుకొన్న ఆదర్శమూర్తి గాంధీజీ

"గాంధీజీ జీవించి" వున్నప్పుడు ఎదుర్కొన్న సమస్యలనే ఇప్పుడు కూడా ప్రపంచం ఎదుర్కొంటున్నదని మనం గుర్తించాలి

వసుధైక కుటుంబ వ్యవస్థ ఏర్పాటుకు మున్నెన్నడు లేనంత అనుకూల పరిస్థితి ఇప్పుడు వున్నది ఈ అవకాశాన్ని ప్రపంచ ప్రజలు చేయి జారనివ్వక సద్వినియోగ పరచుకొనాలి.

"ఇప్పుడు గాంధీ శతజయంతి సంవత్సరారంభంలో వున్నాము మహాత్ముని దివ్య సందేశాన్ని విశ్వవ్యాప్తం చేయడం మనకు ప్రతి ఒకరి పవిత్ర కర్తవ్యం

"సాంస్కృతిక నైతిక ఆధ్యాత్మిక విలువల సమగ్ర స్వరూపం మహాత్ములో ప్రతిఫలించింది

"మానవుని భౌతిక సమస్యలను, ఆధ్యాత్మిక విలువలను ఏక సమయంలో పరిష్కరించడానికి ప్రపంచ చరిత్రలో మరే మహనీయుడు ప్రయత్నించలేదు. అది ఉదాహరణ మనకు కన్పించదు.

'ఆధ్యాత్మిక. భౌతిక ప్రగతి అవిభాజ్యమైనట్టిని గాంధీజీ ఈ సిద్ధాంతానికి ఆచరణలో కూడా స్పష్టమైనరూపం కల్పించారు

"గాంధీజీని అవగాహన చేసుకొనడానికి ఈ సమన్వయ సిద్ధాంతాన్ని పూర్తిగా అర్థం చేసుకొనక తప్పదు.

"ప్రపంచంలో పి సర్వమతాలను సమదృష్టితో చూడాలని గాంధీజీ బోధించారు.

సాంకేతిక రంగంలో ప్రపంచం మున్నెన్నడు ఎరుగని విజయాలను సాధించినప్పటికి మానవుడు ఏదో ఒక మత ప్రభావం క్రింద జీవిస్తున్నప్పటికి సత్యాన్ని గాంధీజీ గుర్తించారు.అన్నిమతాలలో విలువైనదాన్ని అన్వేషించి, రాజకీయ ఆర్థిక రంగాలపై దాని ప్రభావం ఎదేందుకు కృషి చేయాలని గాంధీజీ అన్నారు, అన్ని మతాల సమైక్యతను సాధించాలని ఆయన కాంక్షించారు.

"అన్ని మతాలవల్ల బాటి సంప్రదాయాలవల్ల" సమాన గౌరవం పెంపొందించుకొని సహనశీలాన్ని అలవరచుకొనడం ద్వారా మతాల మధ్య సమైక్యతను, సంఘీభావాన్ని సాధించవచ్చు.

"ఆర్థిక. రాజకీయ రంగాలపై మతం నైతిక చైతన్య దృక్పథం ప్రభావం లేకుంటే ఆధునిక శాస్త్రీయ సాంకేతిక విజ్ఞాన వెల్లువలో అన్ని మతాలు అదృశ్యం కావడం తధ్యం : భౌతికవాదం ముందు మతాలు మరుగున పడగలవు.

"మన కాలంలో గాంధిజి గొప్ప రాజకీయ నాయకుడు మానవుని స్వేచ్ఛ సాంఘిక న్యాయం సాధించే ఉత్తమ సాధనాలకు అనుగుణంగా మతాలన్నీ ఉన్నతవిలువలను వినియోగించుకొనవచ్చునని మహాత్ముడు ఉజువు చేశారు.

ప్రజాస్వామ్యం

నూతన ప్రజాస్వామ్యం దృక్పథాన్ని గాంధీజీ సృష్టించారు. విశిష్టమైన ప్రజాస్వామ్యవాదులుగా మనం వ్యవహరించడకోరిన ఎక్కంలో గాంధీజీ సృష్టించిన ప్రజాస్వామ్యవాదం నుంచి తప్పించుకొనజాలము.

పరిమితులులేని అధిక సంఖ్యాకుల పరిపాలనను. అల్పసంఖ్యాకుల నిరంకుశ పరిపాలనను కూడా గాంధీజీ నిరసించారు సమాజంలోని బలవంతులు. స్వేచ్ఛా, సౌభాగ్యాల వైపు పురోగమించి,బలహీన వర్గాలవారు వెనుకబడిన తనంలో అలమటించే సిద్ధాంతాన్ని గాంధీజీ త్రోసిపుచ్చారు.

కులం, వర్గం అనే భేదం లేకుండా, ప్రజలందరి మాన్ని కాంక్షిస్తూ, అల్పసంఖ్యాక వర్గాలవారి సంక్షేమంపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటులను ప్రదర్శించే విధానమే ఉత్తమ ప్రజాస్వామ్య విధానంగా గాంధీజీ ఎరిగినారు.

"అహింసా పోరాటం ద్వారా వర్గరహిత సమాజాన్ని. సుస్థిర శాంతి పాలనాన్ని చాలని గాంధీజీ లక్షించారు

స్వామ్యాన్ని ఆయన సర్వోదయం అని నామకరణం చేశారు.

వ్యక్తి సమగ్రతకు అభివృద్ధికి గాంధీజీ కృషి చేశారు. అయితే వ్యక్తి న్యాయం వున్నటువంటి. దోపిడీ లేని సమాజంలో మాత్రమే ఈ అవకాశం వుంటుందని గాంధిజీ పేర్కొన్నారు. మేధావులు. అభివృద్ధి చెందినవారు బలహీన వర్గాల సముద్ధరణకుకృషి చేయాలి.

గాంధీజీ పేర్కొన్న పాంథిక ధర్మ కర్తవ్యసిద్ధాంతాన్ని మేధావులుసమగ్రంగా పరిశీలించాలి.

ఉన్నతమైన మేధా సంపత్తి, విశాల హృదయం. అదరణాత్మకమైన ఆదర్శవాదం, సత్యం. కరుణామూర్తి. భావించిన అహింసా మార్గాన విప్లవ కార్యాచరణను సృష్టించిన మహనీయుని బోధలు, జీవితాదర్శంపై మనతరం దృష్టిని మలచాలని నేను వినయపూర్వకంగా. చిత్తశుద్ధితో విజ్ఞప్తి చేస్తున్నాను.

మన రాజకీయాలను గాంధిజీ నైతిక విలువలు లేకుండా పరిశుద్ధం చేసుకొనజాలము. మన ఆర్థిక వ్యవస్థను మెరుగు పరచుకొనలేము. గాంధీజీ నిర్దేశించిన అహింసామార్గాన్ని అనుసరించిన ఎక్కంలో అణ్వస్త్రాలను పయోగం అంతం చేయగలము

"సమాజంలోని విరుపేదల, బలహీన వర్గాల పురోభివృద్ధికి హామీలు వుండే ప్రజాస్వామ్యాన్ని అనుసరించకపోతే, వ్యక్తి స్వేచ్ఛకు, సమాజం, జాతి, దేశ స్వాతంత్ర్యానికి మధ్య సామరస్యం లేకపోతే మానవ జాతి మనుగడకు విముక్తి అవకాశాలు వుండవు.

"గాంధిజీ ప్రబోధలను విస్మరించి, అణ్యస్త్ర నిర్మాణంవైపుకు ఎయిపిండడం విచారకరం అయిన ప్పటికీ గాంధిజీ బోధనలను గుడ్డిగా అనుసరించమని నేను చెప్పజాలను, గాంధిజీ బోధనలను, సిద్ధాంతాలను మరింతగా పరిశీలించి అర్థం చేసుకొనడానికి కృషి చేయవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను" అని రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ ఆకాశవాణిద్వారా తమ సందేశాన్ని ముగించారు

శ్రీరాజ్‌బహదూర్‌గౌర్ నిరవధిక నిరశన వ్రతం

సింగరేణి కార్మికులకు వేజ్ బోర్డు వేతనాలు ఇవ్వ నిచ్చగించనందుకు నిరసనగా

హైదరాబాద్, అక్టోబర్ 2— వేజ్ బోర్డు వేతనాలను అమలుపరచవలెనని చేసిన విజ్ఞప్తులను వెంటనే పాటించాలని కోరుతూ సింగరేణి గనుల కార్మికుల సంఘ అధ్యక్షులు శ్రీ రాజ్‌బహదూర్‌గౌర్ మొన్న ఉదయం నుంచి నిరవధిక నిరశనవ్రతం ప్రారంభించారు

కేంద్ర ప్రభుత్వం ఎకటించిన రీతిగా వెజ్‌బోర్డు వేతనాలను అమలుపరచడానికి మేనేజ్‌మెంటు నిరాకరించినది సంఘ ప్రతినిధి ఒకరు తెలియజేశారు

బొగ్గు పనులగొట్టేవారి సమ్మెవలన ప్రకటింపబడగల "లాకౌట్" దృష్ట్యా అరువందలమంది నిర్వాసులు సమ్మె చేయనున్నారని అయితే సంఘ అధ్యక్షులు ఈ నిరశన వ్రతం పూనారని ఆ ప్రతినిధి పేర్కొన్నారు

విజయవాడలో శ్రీ మహాలక్ష్మి సేవాదళం స్థాపన

విజయవాడ అక్టోబరు 2— విజయవాడలోని చిట్టినగర్‌లో "శ్రీ మహాలక్ష్మి సేవాదళం" అనే ప్రజాహిత సంస్థను విజయదశమి సందర్భంగా స్థాపించారు. అధ్యక్షులుగా శ్రీ కె. అప్పారావు కార్యదర్శిగా శ్రీ పి నరసింహారావు అర్గనైజరుగా శ్రీకె నరసింహారావు మరి ముప్పైమంది సభ్యులను ఎన్నుకున్నారు

ప్రధాని జోహార్లు

(5వ కాలం తరువాయి)

"మహాత్మా గాంధీ తన జీవిత చరిత్రకు "సత్యం గురించి నా ప్రయోగాలు' అని పేరుపెట్టారు ఆయనకు సత్యం అనేది ఒక ఎత్యేకమైన హేతురహితమైన సిద్ధాంతంకాదు. గాంధీజీ ఒక చోట ఇలా వ్రాశారు "సత్యం అనేక మార్గాలలో వున్నది మనం అందరం సత్యాన్ని ఖండాలుగా మాత్రమే చూడగలం." ఆ విధంగా సత్యానికి సహనం ఎదానం హింసదానికి గిట్టదు మహాత్మా గాంధీ దృష్టిలో లక్ష్యాలు, సాధనాలు సమానమైన ప్రాధాన్యం కలవి,

'ధర్మయుతమైన సాధనం ద్వారా ధర్మయుతమైన లక్ష్యాన్ని సాధించడం దుర్లభమని మహాత్మా గాంధి విశ్వసించారు ఆయన ప్రవక్త విప్లవ వీరుడు. వియంతృత్వాన్ని. సాంఘిక అన్యాయాన్ని అహింసాయుత ప్రతిఘటన ద్వారా నిరోధించాలని ఆయన విశ్వసించారు

''మీకు సందేహం కలిగినప్పుడు కాక మీ స్వార్థం ఎక్కువగా కనిపించినప్పుడు, మీకు తెలిసిన మిక్కిలి పేదవానికి, బలహీనుని జ్ఞప్తి తెచ్చుకొని, మీరు తలపెట్టిన దర్య ఆ వ్యక్తికి ఏమైనా ఉపయోగంగా ఉంటుందా? అని ఆలోచించండి అట్టి వ్యక్తికి అధికేశోదాయకమా? ఆకలి తీర్చడానికి తిండిలేక ఆధ్యాత్మిక పురోగతికి అవకాశం లేక సంక్షోభించే లక్షలాది ప్రజలకు స్వరాజ్యం సాధించడానికి మీరు తలపెట్టేదర్య దారితీయగలదా ఇలా ఆలోచిస్తే మీ సందేహాలు ఎటాపంచలౌతాయి'. అని గాంధీజీ ఎరీక్షి చేసికోవలసిందిగా బోధించారు.

"బుద్ధుని తర్వాత అత్యంత మహనీయుడైన భారతీయునిగా ప్రపంచం ఆయనను సముచితంగా గుర్తించింది. బుద్ధునివలె ఉత్తమ నాగరికతా మార్గంలో మానవాళిని ఆయన చిరకాలం ఉత్తేజితం చేయగలరు.

"భారత దేశంలో మనం, ఆయన ఉన్నతికి తగిన భవిష్యత్తు నిర్మించుకొనడానికి మనం కృషి సల్పుతున్నాము మహాత్ముని హత్యజరిగిన వెంటనే మా తండ్రి ఇలా అన్నారు: "ఈ దేశంలో వెలిగిన జ్యోతి" అది సామాన్యమైనదికాదు. ఆ జ్యోతి ఇప్పటికీ దేశంలో వెలుగొందుతూనే వుంటుంది, ప్రపంచం కూడా ఆ జ్యోతిని దర్శించగలదు. అనేక బాధిత హృదయాలకు ఆ జ్యోతి ఉపశమనం కలిగిస్తుంది."

"ఆయన వెలుగు ప్రపంచాన్ని సౌభాగ్యవంతం చేయుగాక."

అక్టోబరు 18 న "కోర్కెల దినం"

జరపాలని రాష్ట్రరోడు రవాణా సంస్థ ఉద్యోగుల సంఘం నిర్ణయం

హైదరాబాద్, అక్టోబరు 2— రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల సంఘం కార్యవర్గం అక్టోబర్ 18 వ తేదీనాడు "కోరికల దినం" జరపాలని ఉద్యోగులకు పిలుపు నిచ్చింది.

అక్టోబరు 28 నుంచి 30 వరకు అన్ని డిపోల వద్ద జీతాల సవరింపు జీవనవ్యయ సూచికలో తరువు భత్యం విలీనకరణ వంటి తమ కోర్కెల ఎక్స్‌ప్రెస్‌లో కార్పొరేషన్ విపలమయినందున పద్నాలవ్వర్తి పరిష్కారానికి పనిలాలని ఉద్యోగుల సంఘం ఒక తీర్మానం ద్వారా కోరింది.

సిజర్స్ ఆహ్వానము

'స్వర్ణముఖాలు చూచి తారలపేర్లు చెప్పండి'

గెలవండి

రు. 30,000

మొదటి బహుమానము రు. 19,000
రెండవ బహుమానము రు. 8,000
మూడవ బహుమానము రు. 3,000





మీరు చేయవలసినది ఇదే :

మీ కిక్కడ చూచే పది పార్శ్వముఖాలు. ప్రముఖ భారతీయ తారలవి. వీటిని ఎంట్రీపారంగా ఉపయోగించండి" అని వ్రాయబడిన ఖాళీ ప్రదేశంలో, సంఖ్య 1. పక్క, ఒకటవ పార్శ్వముఖం గుర్తుచేయబడిన తారపేరు వ్రాయండి. (ఉదాహరణ: ఒకటవపార్శ్వముఖం నటి 'విమి'కి సంబంధించినదని మీరు అనుకొనే పక్షంలో, ఖాళీ అంకెల ఖాళీకి సం. 1.కి ఎదురుగా 'విమి' అని వ్రాయాలి.) ఈ విధంగా ఖాళీలన్నీ ఒకటి నుంచి పది వరకు నింపాలి. ఆ తరువాత, మేము కోరిన యితర వివరాలుకూడా పూర్తిచేసి సిజర్స్ సిగరెట్ల ఐదు ఖాళీ ప్యాకెట్లతోను జతచేసి, పూర్తి చేయబడిన ఎంట్రీపారాన్ని, క్రింద నివ్వబడిన చిరునామాలో ఏదో ఒకదానికి పోస్టు చేయండి. ఇక్కడ 40 నిమిషాలకాలం ఖాళీగా యిస్తున్నాం. మీరు యిక్కడ చూచే పార్శ్వముఖాల పది మంది తారలు యీ ఖాళీలోనివారే.

సినిమాతారల పేర్లు :

సుజిత్‌కుమార్, దేవానంద్, అచల సచ్‌దేవ్, అహా, సంజయ్, లతాపరేఖ్, నిరూపరాయ్, మీనాకుమారి, శశికళ, సర్రిత్ బాగూర్, మధుమతి, ప్రేమ్ చోప్రా, ఆత్రా, పరియార్, సయీదా ఖాన్, బిస్వజీత్, జయశంకర్, హర్షనాథ్, పి. కాంచన, సహీదా రెహమాన్, మాలాసిన్హా, అంజనుమహేంద్రు, శశికపూర్, ఖాదీరాదాను, పిరోజ్‌ఖాన్, ఇంద్రాణి ముఖర్జీ, పిమి, కామినీ కౌశల్, పిమి, నాజ్, బరిజా, ముంతాజ్, సోనిమాసాహ్నీ, జెడ్‌రహమాన్, ప్రాణ్, యం.రాజశ్రీ, కె. విజయనిర్మల, కృష్ణ, పి.వి.యం. రాజన్, వాణిశ్రీ.

ముఖ్య నియమాలు : ఎన్ని ఎంట్రీలు పంపినా, ఏ ప్రవేశదారుడూ ఒకటికంటె ఎక్కువ బహుమతులు పొందుటకు అర్హుడుకాడు. కరెక్ట్ సొల్యూషన్ పత్రికలలో ప్రకటించబడును. 18 సంవత్సరాల వయసు దాటిన భారతీయులు—భారత దేశంలో నివసిస్తున్నవారికే—యీ పోటీలో పాల్గొనే అర్హతగలదు.

సిగరెట్టు పాకెట్లలో లభించే ఎంట్రీపారాలు పూర్తి నియమాలను, నిబంధనలను తెలుపుతాయి.

ఈ పోటీ సిజర్స్ సిగరెట్లు తయారుచేయువారిచే ప్రోత్సాహింపబడినది.

ముగింపు తేది: నవంబరు 15, 1968 వరకు పొడిగించబడినది

ఇక్కడ కత్తిరించండి

దీనిని ఎంట్రీఫారమ్‌గా వుపయోగించండి

1.	6.
2.	7.
3.	8.
4.	9.
5.	10.

మీ ఎంట్రీలను 'సిజర్స్ పోటీ' అని వ్రాసి క్రింద సూచించిన ది ఇండియన్ టొబాకో కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆఫీసులకు పోస్టు ద్వారాగాని మరే విధముగాగాని అందచేయండి.

పోస్టు బాక్స్ 316 న్యూఢిల్లీ 1 పోస్టు బాక్స్ 40, కాన్‌పూర్-4 పోస్టుబ్యాగ్ 3, జలంధర్ సిటి

దయచేసి అచ్చు అక్షరములలో వ్రాయండి

పేరు .....

విలాసము .....

.....

.....

వయస్సు ..... వృత్తి .....

'పీడిత మానవాళికి సత్యాగ్రహ ఆయుధాన్ని చేకూర్చినమహనీయుడు'

— మహాత్మా గాంధీకి ప్రధాని జోహార్లు

న్యూఢిల్లీ, అక్టోబర్ 2—

మానవునిలో పెల్లుబికే స్వాతంత్ర్య పిపాసను అణచివేసి, అవమానానికి గురిచేసినంత కాలం ప్రజలు తమ గౌరవ ప్రతిష్ఠలను పరిరక్షించుకోడానికి మహాత్మాగాంధిని మార్గదర్శకునిగా ఎంచుకొన గలరని గాంధీజీ శత జయంతి సంవత్సరారంభం సందర్భంలో నిన్న రాత్రి రేడియో ద్వారా జాతి నుద్దేశించి ఒక సందేశమిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఉద్బోధించారు

గాంధీజీ మానవాళికి ప్రసాదించిన అహింసా ఆయుధాన్ని ప్రస్తుతం ఇతర దేశాలలో వినియోగిస్తున్నారని. బుద్ధుని తర్వాత గాంధీజీని మహనీయుడైన వ్యక్తిగా ప్రపంచం గుర్తించడం సముచితమని శ్రీమతి గాంధి అభిభాషించారు.

ప్రవక్తగా, విప్లవకారుడుగా మహాత్మా గాంధి చిరస్మరణీయుడని, తమ భావాలను వ్యక్తం చేయలేని జనావళి బాధలను, వాంఛలను గాంధీజీ వ్యాఖ్యానించి, వారికి ప్రతినిధిగా నిలిచారని, బలహీనులను,దాస్య శృంఖలాబద్ధులను ఒక జాతిగా రూపొందించి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను తమ జన్మ హక్కుగా పాటించేటట్టు చేయగలిగిరని శ్రీమతి గాంధి ప్రస్తుతించారు.

బుద్ధునివలె మహోన్నతమైన నాగరికత అభిముఖంగా మానవులను అనవరతం ఉత్తేజితులను గావించారని. మహాత్ముని ఉన్నత ఆదర్శాలకు అనుగుణమైన భవిష్యత్తును నిర్మించుకొనడానికి భారతదేశం కంకణబద్ధురాలు కావాలని శ్రీమతి గాంధి ఉద్బోధించారు.

శ్రీమతి ఇందిరా గాంధి తన సందేశంలో ఇంకా ఇలా పేర్కొన్నారు :

"భారతదేశ చరిత్రలో ఒక చిరుమేఘం ఆకాశమంతటిని ఆవరించిన సందర్భాలు వున్నాయి అని 1921 లో మహాత్మాగాంధి వ్రాశారు.

స్వేచ్ఛాపిపాసమై, తృష్ణతో అలమటిస్తున్న నేలమీద మహాత్మాగాంధి ప్రాణధారమైన జలధారలను ప్రవింపజేశారు.

"ఆయన 1919 లో నాలుగు వారాల స్వల్ప వ్యవధిలో ఈ ఉపఖండం దృక్పథాన్ని సంస్కరించారు. బలదర్ప పీడితులై దుర్బలులైన ప్రజలను స్వేచ్ఛా కాముకమైన ఒకే జాతిగా ఆయన రూపొందించారు.

"సత్యాగ్రహం, శాసనోల్లంఘనం లేదా అహింసాయుతమైన సహాయ నిరాకణోద్యమం అనే ఆయుధాన్ని తన ప్రజాకోటికి ఆయన ప్రసాదించారు. దాని ఫలితంగా దుష్టతుదకు వలసరాజ్య పాలననుంచి వారు విముక్తులైనారు.

"సత్యాగ్రహమంటే నిజంవల్ల పట్టుదల వహించడమని అర్థం. ఇట్టి ఆయుధాన్ని వినియోగించడానికి భౌతికబలం అవసరం లేదు కాని, దానిద్వారా ఫలితాన్ని సాధించాలంటే ఆత్మబలం అ

రాష్ట్రాలలోని సెంట్రల్ పోలీసుల అధికారాలు

అటార్నీ జనరల్‌తో కేంద్రం సంప్రతింపులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30— ప్రదర్శనల సందర్భంలోగాని, ఆందోళనల సందర్భంలోగాని కేంద్రప్రభుత్వం ఆస్తుల పరిరక్షణకు రాష్ట్రాలలో సెంట్రల్ రిజర్వు పోలీసు దళాన్ని మరింత సమర్థంగా వినియోగించే విషయమై అటార్నీ జనరల్ అభిప్రాయాలను కేంద్రప్రభుత్వం తెలుసుకొంటున్నది.

దర్యాప్తు చేయడం, ప్రాసిక్యూషన్ చేయడం వంటి అధికారాలు సెంట్రల్ రిజర్వు పోలీసుదళానికి వుండాలని కేంద్రం అభిప్రాయపడుతున్నది.

కేంద్ర ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయాలని ప్రయత్నించే వ్యక్తులను అరెస్టు చేసే అధికారం ప్రస్తుతం సెంట్రల్ రిజర్వు పోలీసు దళానికి వున్నది

అయితే అరెస్టుచేసిన తరువాత, ఆ వ్యక్తులను స్థానిక పోలీసు అధికారులకు అప్పగించవలసివుంది.

బుడాపెస్టులో కమ్యూనిస్టు పార్టీల సమావేశం ప్రారంభం

వియన్నా, సెప్టెంబర్ 30— బుడాపెస్టులో నేడు కమ్యూనిస్టు పార్టీల సమావేశం ప్రారంభమైనది.

నవంబర్ 25 వ తేదీన మాస్కోలో జరగవలసిన ప్రపంచ కమ్యూనిస్టు మహాసభ ఏర్పాట్లు జరుగుతున్నట్టు చెబుతున్న ఈ సమావేశానికి 45 కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులు హాజరైనట్టు అధికారరీత్యా ప్రకటించారు.

ఫ్రెంచి, ఇటలీ కమ్యూనిస్టు పార్టీలు కూడా ఈ సమావేశానికి హాజరైనవి.

"కేంద్రం ఆర్డినెన్సును రాష్ట్రాలు తప్పనిసరిగా అమలుచేయాలి"

రేడియో గోష్ఠిలో ముగ్గురు న్యాయవేత్తల అభిప్రాయం

ఉద్యోగులకు, ఆస్తులకు ప్రమాదం ఏర్పడినప్పుడు వాటి పరిరక్షణకు సెంట్రల్ పోలీసులను పంపే అధికారం కలదని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30—

రాజ్యాంగంలోని 256, 257 ఆర్టికల్స్ క్రింద కేంద్రం జారీ చేసిన ఉత్తర్వును, దానిని గురించి తమ అభిప్రాయాలు వేరుగా వున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వాలు ఖచ్చితంగా అమలు చేయాలని నిన్న రాత్రి ఈ అంశంపై ఆలిండియా రేడియో నిర్వహించిన గోష్ఠిలో పాల్గొన్న ముగ్గురు న్యాయవేత్తలు స్పష్టం చేశారు.

శ్రీయుతులు ఎమ్. సి. సెతల్వాడ్, మాజీ జస్టిస్ ఎస్. కె. దాస్, న్యాయశాఖ కార్యదర్శి శ్రీ ఆర్. ఎస్. గేలు ఈ చర్చలో పాల్గొన్నారు.

కేంద్రం జారీచేసిన ఉత్తర్వును అమలు చేయడం వల్ల రాష్ట్రాలలోని ప్రజా భద్రతకు భంగం కలుగగలదని రాష్ట్ర ప్రభుత్వం భావించే పక్షంలో, ఆ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొనివచ్చి సవరింపవలసిందిగా కేంద్రాన్ని కోరాలి.

అయితే, కేంద్రం తన ఆదేశాన్ని మార్పు చేయడానికి అంగీకరించని పక్షంలో, రాష్ట్ర ప్రభుత్వం తన అభిప్రాయం వేరుగా వున్నప్పటికి, కేంద్రం ఆదేశాన్ని తప్పని సరిగా అమలు చేయాలని న్యాయవేత్తలు ఉద్ఘాటించారు.

అట్టి పరిస్థితులలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఏ విధంగా సంప్రతింపులు జరిగాలన్న విషయాన్ని న్యాయవేత్తలు వివరించలేదు. అయితే 263 ఆర్టికల్ కింద ఏర్పాటైన అంతర్ రాష్ట్రీయమండలి ఇందుకు పనికరించగలదన్న అభిప్రాయాన్ని వారు వ్యక్తంచేశారు.

శీఘ్రంగా నిర్ణయాలు గైకొనడం అవసరమైన అత్యవసరస్థితిలో ఈయంత్రాంగం ఉపకరించదలదన్న అభిప్రాయాన్ని వారు వ్యక్తంచేశారు.

రాష్ట్రపతి జారీ చేసిన అత్యవసర సర్వీసుల నిర్వహణ ఆర్డినెన్సును అమలుచేసే విషయంలో కేరళ రాష్ట్రానికి, కేంద్రానికి ఇటీవల ఏర్పడిన వివాదానికి సంబంధించి న్యాయవేత్తలు పై అభిప్రాయాలను తెలిపారు.

ఒక రాష్ట్రానికి సెంట్రల్ రిజర్వు పోలీసులను కొన్ని పరిస్థితులలో పంపే హక్కు కేంద్ర ప్రభుత్వానికి కలదని న్యాయవేత్తలు స్పష్టంగా చెప్పారు.

అనుసంధానకునిగా వ్యవహరించిన శ్రీ దాసు గోష్ఠిలో న్యాయవేత్తలు వెలిబుచ్చిన అభిప్రాయాలను వివరిస్తూ, ఏదైనా ఒక రాష్ట్రంలో తన ఆస్తులను, తమ అధికారులను పరిరక్షించుకొనడానికి సెంట్రల్ రిజర్వు పోలీసులను పంపడమా, మానడమా అనే నిర్ణయాన్ని కేంద్రప్రభుత్వమే గైకొనవలసి వుంటుందని, నిర్దిష్టమైన రాష్ట్రానికి సెంట్రల్ పోలీసులను పంపరాదని చెప్పే హక్కు రాష్ట్రాలకు లేదని పేర్కొన్నారు.

శ్రీ గే తమ అభిప్రాయాలను వివరిస్తూ, ప్రజా భద్రత బాధ్యత పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన విషయమేనని, అయితే కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు గాని, లేదా కేంద్ర ప్రభుత్వ ఆస్తులకు గాని ప్రమాదం ఏర్పడిన పరిస్థితులలో ఏ సాయుధదళాన్నయినా పంపే అధికారం కేంద్ర ప్రభుత్వానికి కలదని స్పష్టం చేశారు.

కేంద్రప్రభుత్వం ఆస్తులనుగాని, లేదా కేంద్రప్రభుత్వం ఉద్యోగులనుగాని పరిరక్షించడానికి తన సాధారణ పోలీసు యంత్రాంగాన్ని రాష్ట్రప్రభుత్వం వినియోగించదన్న అభిప్రాయం ఏర్పడినప్పుడు సెంట్రల్ రిజర్వు పోలీసులను ఆ రాష్ట్రానికి కేంద్రప్రభుత్వంతరలించవచ్చునని ఆయన తెలిపారు.

శ్రీ సెతల్వాడ్ అడిగిన ఒక ప్రశ్నకు శ్రీ గే సమాధానమిస్తూ కొన్ని ప్రయోజనాలకు తమ పోలీసు దళాన్ని వినియోగించరాదేమని రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసిన దృష్ట్యా, కేరళకు సెంట్రల్ రిజర్వు పోలీసు దళాన్ని పంపవలసి వచ్చినట్టు చెప్పారు.

చర్చను శ్రీ దాసు ప్రారంభిస్తూ, కేంద్రం ఆర్డినెన్సుపై ఏర్పడిన వివాదంలో మూడు అంశాలున్నవని, వాటిలో ఒకటి రాజ్యాంగం రాజకీయ సంబంధమైనది కాగా, తక్కిన రెండు ఆర్థిక, నైతిక విషయాలని అన్నారు

పార్లమెంట్ ప్రత్యేక సమావేశం

పి. ఎస్. పి. అభ్యర్థనకు కేంద్ర మంత్రి తిరస్కృతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30— ఇటీవల జరిగిన కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెను గురించి చర్చించడానికి పార్లమెంట్ ప్రత్యేక సమావేశం జరపాలన్న ప్రజా సోషలిస్టు పార్టీ అభ్యర్థనను పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ రామ్ సుభగ్ సింగ్ త్రోసిపుచ్చారు.

పి. ఎస్. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేమ్ భసిన్ వ్రాసిన లేఖకు సమాధానమిస్తూ లోకసభ శీతాకాల సమావేశంలో ఈ సమస్యను గురించి చర్చించవచ్చునని ఆయన అన్నారు.

ఉద్యోగుల సమ్మెవల్ల కేంద్ర ప్రభుత్వం అవలంబించిన వైఖరివల్ల ఉత్పన్నమైన పరిస్థితిని గురించి చర్చించడానికి పార్లమెంట్ సమావేశం వెంటనే జరగాలని పి. ఎస్. పి. కార్యదర్శి కోరారు.

ప్రస్తుత నాయకుల విధానాలు

శ్రీ కమల్ నయన్ బజాజ్ విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 30— ప్రస్తుత నాయకులు అయి దిగజారుతున్న కారణంగా మత సంబంధమైన అల్లరులను అరికట్టడానికి వీలుకాకుండా పోయిందని, అంతే కాకుండా అందుకు తగిన పరిష్కారంకూడా లభ్యంకావడం లేదని జాతీయ ప్రకృతి వైద్యసంఘం చైర్మన్, పార్లమెంట్ సభ్యుడు శ్రీ కమల్‌నయన్ బజాజ్ నేడు పేర్కొన్నారు.

ఇటీవల హైదరాబాద్‌లో మత సంబంధమైన అల్లరి జరిగిన ప్రాంతాలను శ్రీ బజాజ్ సందర్శించి, అక్కడ ప్రజలనుంచి వివరాలను సేకరించారు.

శ్రీ బజాజ్ విలేకరులవారితో మాట్లాడుతూ, అనేక ఎసిద్ధ భావలకు, సంస్కృతులకు హైదరాబాద్ నిలయమని, అట్టి సమీకరణం దేశంలో ఎక్కడాకనరదని, ఆపనత హైదరాబాద్‌కే దక్కినదని అన్నారు

అల్ప సంఖ్యాక వర్గాలవారిని రాజకీయ పార్టీలు తమ స్వప్రయోజనాల సాధనకు వినియోగించుకొంటున్న విషయం విస్పష్టం దేహమైనదని ఆయన అన్నారు. అట్టి పరిణామం కేవలం దేశానికి మాత్రమే కాకుండా, అల్పసంఖ్యాక వర్గాలవారికే వినాశనకారి అని ఆయన హెచ్చరించారు

కేంద్ర ప్రభుత్వం ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ ఎస్. చంద్రశేఖర్ అక్టోబర్ ఒకటవ తేదీన మాట్లాడుతూ, కుటుంబ నియంత్రణ ఫెడరల్ ప్రభుత్వం ఎత్తకంగా కాక ప్రజాప్రజాకాలవాలని ఉద్బోధించినట్టు తిరువేంద్రం వార్త.

విదేశ వ్యవహారాలలో సన్నిహిత సహకారం

ఇండియా, అరెంటీనాలు అభివృద్ధి పరచుకొనాలని ప్రధాని ఇందిరాగాంధి సూచన

బ్యూనో ఎయిర్స్, అక్టోబర్ 2—

విదేశ వ్యవహారాలలో అర్జెంటీనా, ఇండియాల మధ్య సన్నిహిత సహకారం అధికృత చెందాలని ప్రధాని ఇందిరా గాంధి నిన్న ఇక్కడ పేర్కొన్నారు

అర్జెంటీనాలో ప్రధాని మూడు రోజుల పర్యటన నిన్న ముగిసింది.

ఈ సందర్భంలో ఆమె పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ ఉభయ దేశాల వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలను అభివృద్ధి పరచుకొనాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు.

బ్యూనో ఎయిర్ పౌరులు ఎంతో సంతోషంతో తనకు స్వాగతం ఇచ్చారని ఆమె అన్నారు.

గోధుమల దిగుమతిని గురించి సంప్రతింపులు జరపడానికి తాను రాలేదని ఆమె స్పష్టపరిచారు.

ఇండియా ఆహార ఉత్పత్తిని నూటికి 73 వంతులు హెచ్చించినదని. సకాలంలో వర్షాలుపడి, వాతావరణ పరిస్థితి అనుకూలించినపక్షంలో రెండుమూడు సంవత్సరాలలో ఆహారం విషయంలో ఇండియా స్వయం సమృద్ధిని సాధించగలదని ఆమె అన్నారు.

ప్రధాని అర్జెంటీనా సందర్శనవలన ఉభయదేశాల వాణిజ్య సంబంధాలు గణనీయంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఏర్పడ్డాయి.

నెగ్గు విద్యుచ్ఛక్తి పథకం విషయంలో వచ్చిన అంతర్జాతీయ టెండర్స్‌లో ఇండియా టెండర్ అతి తక్కువని దానిని ఆమోదించే అవకాశాలు హెచ్చుగా వున్నాయని తెలుస్తున్నది

దక్షిణ అమెరికా, ఆసియా, ఆఫ్రికా ప్రజలు తమ ఉమ్మడి సమస్యల పరిష్కారానికి సమైక్యతతో కృషిచేయాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఆమె గౌరవార్థం అర్జెంటీనా ప్రెసిడెంట్ ఇచ్చిన విందు సందర్భంలో ప్రసంగిస్తూ అన్నారు. ఆమె భారత దేశ అభివృద్ధిక్రమాన్ని వివరించారు. విదేశాలలో సుహృద్భావం పెంపొందించుకొనడానికి ఇండియా కృషి చేస్తున్నదని ఆమె అన్నారు.

శ్రీ అన్నాదురై ఆస్పత్రినుంచి విడుదల

కులాసాగా వున్నట్టు వార్త

మద్రాసు, అక్టోబరు 2— మద్రాసు ముఖ్యమంత్రి, శ్రీ అన్నాదురై నిన్న ఉదయం న్యూయార్క్‌లోని మెమోరియల్ ఆస్పత్రి నుంచి విడుదల అయినట్టు ఆయన కుమారుని నుంచి వచ్చిన సమాచారం వల్ల తెలుస్తున్నది.

సమాచారం ప్రకారం శ్రీ అన్నాదురై, శ్రీ జి. పార్థసారథి ఇంట్లో వుంటున్నారని మూడు వారాల వరకు వుండవచ్చునని తెలుస్తున్నది.

ఆయన కులాసాగానే వున్నారని, గత కొన్ని నెలలుగా ఆయనను బాధిస్తు కడుపు నొప్పి, రెక్క గూడులో ఎముక నొప్పి కూడా పూర్తిగా నయమైనారని తెలుస్తున్నది.

లండన్, సెప్టెంబర్ 30— అక్టోబర్ నుంచి ప్రారంభమయ్యే రెండు నెలల కాలంలో రాష్ట్రంలో వరద నివారణ చర్యలకు మూడు కోట్ల రూపాయలను హరియానా ప్రభుత్వం వెచ్చిస్తుంది

మురికివాడల నిర్మూలన ఆవశ్యకత

హైదరాబాదు సభలో గవర్నర్ ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 2— నగరంలో మురికివాడల నిర్మూలన ప్రాముఖ్యతను గురించి గవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయ్ నేడు వివరించారు "ప్రగతిపథంలో భాగ్యనగరం" అనే డాక్యుమెంటరీ చిత్రాన్ని విడుదల సందర్భంగా ఏర్పాటైన ఉత్సవానికి నేటి ఉదయం అధ్యక్షతవహిస్తూ గవర్నర్ పై విధంగాఅన్నారు.

నగర చారిత్రక అభివృద్ధిని వివరించే ఈ చిత్రాన్ని హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ తరఫున లలితశ్రీ పిక్చర్స్ వారు నిర్మించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ, మురికివాడల నిర్మూలన కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వవలసిందిగా కార్పొరేషన్‌కు విజ్ఞప్తి చేశారు.

మురికివాడలలో నివసించే వారికి ఉత్తమమైన సౌకర్యాలు కల్పించే పక్షంలో వారిలో ఆత్మవిశ్వాసం ఏర్పడగలదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

మేయర్ శ్రీమతి బద్దమ్ నాయక్ తొలుత స్వాగతం చెబుతూ, హైదరాబాద్‌లో మునిసిపల్ ఎరిపాలన 1893 లో ఏర్పడినదని అన్నారు. డాక్యుమెంటరీ చిత్రాన్ని గురించి వివరిస్తూ ప్రజల పౌరబాధ్యతలను అభివృద్ధి చేయగలదని ఆమె అన్నారు. ప్రస్తుతం తెలుగులో మాత్రమే నిర్మించారని ఈ డాక్యుమెంటరీని త్వరలో హిందీ ఇంగ్లీషు, ఉర్దూలో డబ్ చేయడం జరుగుతుందని మేయర్ తెలియజేశారు.

ఈ డాక్యుమెంటరీ చిత్రానికి శ్రీరామమూర్తి దర్శకత్వం వహించగా సంగీతాన్ని శ్రీ ఎస్. రాజేశ్వరరావు సమకూర్చారు. స్క్రిప్టును డాక్టర్ సి నారాయణరెడ్డి సమకూర్చారు. వ్యాఖ్యానం సీనియర్ నటుడు శ్రీ కె. జగ్గయ్య వ్యవహరించగా బొంబాయికి చెందిన శ్రీ ముక్కారామ్ ఫొటోగ్రఫీ, దర్శకత్వం వహించారు

కార్పొరేషన్ స్థాయీ సంఘం చైర్మన్ శ్రీ లక్ష్మీనారాయణ వందన సమర్పణ చేశారు.

ప్రస్తుతం 35 మిల్లీ మీటర్ల విడివిలో వున్న ఈ చిత్రాన్ని త్వరలో 16 మిల్లీ మీటర్ల ఫిల్మ్‌పై చిత్రీకరించి, నగరంలోని అన్ని ప్రాంతాలలో ప్రదర్శిస్తారు.

విజయవాడలో గాంధిజీ జయంతి

పలుతావులలో బీదలకు అన్నప్రదానాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 2— గాంధీజీ శతజయంత్యుత్సవాలు నేటి ఉదయం పలుతావులలో, పూజాది కార్యక్రమాలతో, సూత్రయజ్ఞాలతో అన్నప్రదానాలతో కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ఆధ్వర్యాన ఇక్కడ ప్రారంభమయ్యాయి.

నేటి కాంగ్రెస్ కార్యాలయంలో జయంతి ఉత్సవాలకు ప్రారంభోత్సవం జరిగినది. డాక్టర్ కె. ఎల్. రావు, కాంగ్రెస్ కార్యాలయంపై కాంగ్రెస్ పతాకాన్ని ఆవిష్కరించారు

గాంధీజీ, లాల్‌బహదూర్‌శాస్త్రి చిత్రాలకుపూజాది కార్యక్రమాలు నిర్వహించి, హారతులు అర్పించారు.

శ్రీ కొణకంచి సూర్యనారాయణ, వేదపఠనం రెవరెండ్ కె. ఎస్. సంజీవి బైబిల్ పఠనం, శ్రీ జి. ఎస్. రాజు, కొరాన్ పఠనం గావించారు.

అనంతరం "రఘుపతిరాఘవ రాజారాం" భజనకార్యక్రమం, సూత్రయజ్ఞ కార్యక్రమాలను నిర్వహించారు.

సూత్రయజ్ఞం కార్యక్రమంలో కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు, నీటిపారుదల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు, శ్రీ మల్లెల శ్రీరామమూర్తి, శ్రీ కోదాటి నారాయణరావు కార్యదర్శులు వై. రాఘవరావు, శ్రీ కోట సుబ్రహ్మణ్యం, డాక్టర్ టి. ఎస్. రామారావు ప్రభృతులు పాల్గొన్నారు.

గాంధికొండపై ఉదయం గాంధి మహాత్ముని చిత్ర ప్రదర్శనకు ప్రారంభోత్సవం జరిగినది. అనంతరం మురికివాడలను పరిశుభ్రం చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు.

రోమన్ కాథలిక్ విశ్వవిద్యాలయంవారు ప్రధాని ఇందిరా గాంధికి అంతర్జాతీయ వ్యవహారాలలో గౌరవ డాక్టరేట్ బిరుదును ప్రదానం చేశారు.

డాక్టర్ త్రిగుణసేన్ హైదరాబాద్ రాక

హైదరాబాద్, అక్టోబర్ 2— కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ త్రిగుణసేన్ అక్టోబర్ నాలుగవ తేదీ ఢిల్లీ నుంచి ఇక్కడకు వచ్చి అరవ తేదీన మరల ఢిల్లీ వెడతారు.

ఆసియన్ దేశాలకు ప్రపంచం బ్యాంకి ఋణం

రానున్న అయిదేళ్ళలో గణనీయంగా పెరగగలదని మెక్‌నమారా ప్రకటన

వర్ధమాన దేశాలకు సహాయాన్ని తగ్గించవలదని అభివృద్ధిచెందిన రాజ్యాలకు జాన్సన్ విజ్ఞప్తి

వాషింగ్టన్, సెప్టెంబర్ 30—

ఆసియాలోని అభివృద్ధి చెందుతున్న దేశాలకు ప్రపంచం బ్యాంకి ఋణం రానున్న అయిదేళ్ళలో గణనీయంగా పెరగాలని బ్యాంకి అధ్యక్షుడు రాబర్టు మెక్‌నమారా నేడిక్కడ చెప్పారు.

అయితే, వచ్చే అయిదేళ్ళలోను ప్రపంచం బ్యాంకి ఆసియాదేశాల కలిచే ఆఫ్రికా, దక్షిణ అమెరికా దేశాలవల్ల ఎక్కువఆసక్తి చూపగలదనికూడా ఆయన చెప్పారు.

అభివృద్ధి చెందుతున్న దేశాలలో దారిద్ర్య నిర్మూలనకు తీవ్రకృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అయితే ఆసియాలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు ప్రపంచం బ్యాంకి ఇంకా ఎంతో చేయవలసి వున్నదని, ముఖ్యంగా ఇండొనేసియాకు బ్యాంకి ఇంతవరకు ఋణ సహాయం చేయలేదని ఆయన చెప్పారు.

మెక్ నమారా ఆసియన్ దేశాల సమస్యలను గురించి విడి విడిగా పేర్కొన లేదు కాని వర్ధమాన దేశాలలో ఇండియాలో జననాల రేటు ఎక్కువన్న అభిప్రాయాన్ని ఎరోషోగా పేర్కొన్నారు.

ఇండియాలో జననాలు వెయ్యికి 40 చొప్పున కలవని, దాన్ని అరికట్టిన పక్షంలో ఆ దేశం జీవన ప్రమాణాలు 25 సంవత్సరాలలో నూటికి ఏది వంతులు పెరగగలవని మెక్‌నమారా చెప్పాడు.

వర్ధమాన దేశాలకు రానున్న అయిదేళ్ళలో తన సహాయాన్ని రెట్టింపు చేయడానికి ప్రపంచం బ్యాంకి సహాయం చేయగలదని ఆయన అన్నారు.

ఈ హెచ్చు సహాయంలో ఎక్కువ భాగం ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలకు వెళ్ళగలదని ఆయన స్పష్టంచేశారు.

అభివృద్ధి చెందిన దేశాలకు జాన్సన్ అభ్యర్థన

ప్రపంచంలో వెనుకబడిన దేశాలకు సహాయాన్ని తగ్గించాలన్న అభిప్రాయాన్ని విడనాడాలని ప్రెసిడెంట్ జాన్సన్ అభ్యర్థించారు.

అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచబ్యాంకి వార్షిక సమావేశంలో జాన్సన్ ప్రసంగిస్తూ ప్రపంచంలో అధిక సంఖ్యాకులు బాధపడుతుంటే మనము స్థిమితంగా కూర్చోలేమని ఆయన అన్నారు.

సరియైన సహకారం పుంచే ప్రపంచం ఆదాయాన్ని ఏడాదికి అయిదు శాతం చొప్పున వచ్చే అయిదేళ్ళలో పెంచడం సాధ్యపడగలదని జాన్సన్ అన్నారు

పజల జీవన ప్రమాణాల హెచ్చింపుకు తీవ్ర కృషి

ప్రణాళికావేత్తల, ట్రేడ్ యూనియన్ లచర్యలలో సమన్వయం వుండాలని శ్రీ హాథీ సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30—

ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలన్న లక్ష్య సాధనకు ప్రణాళిక వేత్తల కార్యకలాపాలు, ట్రేడ్ యూనియన్ నాయకుల కార్యకలాపాలను సమన్వయించాలని కార్మికశాఖ మంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ నేడు ఉద్ఘాటించారు

"డెవలప్‌మెంట్ ప్లానింగ్‌లో ట్రేడ్ యూనియన్ పాత్ర" అనే అంశంపై ఇంటర్నేషనల్ లేబర్ సంస్థ నిర్వహించిన ఆసియన్ దేశాల సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ హాథీ పై విధంగా అన్నారు.

పేపింగ్స్‌ద్వారా, వనరుల సమీకరణ ద్వారా ఆర్థికాభివృద్ధి సాధనకు ప్రణాళికా వేత్తలు కృషి చేస్తుండగా, అధిక వేతనాలు ఉత్తమ ఉద్యోగ ఎర్పిత్తులు ఉత్తమ సౌకర్యాలను సమకూర్చడం ద్వారా తమ సభ్యుల స్థితిగతులు అభివృద్ధికి ట్రేడ్ యూనియన్లు కృషి చేస్తుంటాయని శ్రీ హాథీ వివరించారు.

అభివృద్ధి ప్రణాళికల ద్వారా పేదరికం నిర్మూలనకు ఆసియన్ దేశాలు చేస్తున్న కృషికి చాలా వాగ్దానం వున్నదని ఆయన చెప్పారు

దేశాభివృద్ధి కృషిలో ట్రేడ్‌యూనియన్ల పాత్రను శ్రీ హాథీ వివరించారు తమ సభ్యుల స్థితిగతులను మెరుగుచేయడంతో పాటు, దేశ ఆర్థికాభివృద్ధికి కూడా ట్రేడ్ యూనియన్లు కృషిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వర్ధమాన దేశాలలో ఉత్పత్తి కుంటుపడకుండా వుండడం చాలా అవసరమని ఆయన అన్నారు

పశ్చిమ గోదావరి జిల్లాలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితి

నాల్గు తాలూకాలలో 50 శాతం ప్రాంతంలోనే నాట్లు పడినట్టు శ్రీ ఐ. జె. నాయుడు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) ఏలూరు, సెప్టెంబరు 30—

పశ్చిమ గోదావరి జిల్లాలోని చింతలపూడి, తాడేపల్లిగూడెం, పోలవరం, కొవ్వూరు తాలూకాలు తీవ్ర దుర్భిక్షానికి గురియైనవని, అక్కడ నూటికి 50 వంతుల భూమిలో మాత్రమే నాట్లు పడినవని రెవిన్యూ బోర్డు సభ్యుడు శ్రీ ఐ జె నాయుడు ఇక్కడ పత్రికలవారితో చెప్పారు

జిల్లాలోని దుర్భిక్ష ప్రాంతాలను పర్యటించి వచ్చిన తర్వాత పత్రికలవారితో మాట్లాడుతూ నాట్లుపడిన పొలాలలో కూడా ఎంత నూటికి 20 నుంచి 25 వంతులకు మించదని ఆయన అన్నారు.

చెదురుమదురుగా వర్షాలు పడినప్పటికీ అది ఎంతలకు సరిపోదని ఆయన చెప్పారు. వర్షాలు లేనందువల్ల రైతులు దొన్న, వేరుశనగ వంటి పంటలు వేశారని, అయినా వేరుశనగ పరిస్థితి ఆశాజనకంగా లేదని ఆయన చెప్పారు

ఇప్పటికే కొన్ని చెరకుకాణాలను తెరవడం జరిగిందని అవసరమైన ప్రాంతాలలో మరికొన్ని చెరకుకాణాలను ఏర్పాటు చేయగలమని ఆయన చెప్పారు.

జిల్లా కలెక్టర్ అవసరమైన చర్యలు గైకొనగలరని కూడా ఆయన అన్నారు.

అంతకుముందు శ్రీ నాయుడు శాసన సభ్యుడు శ్రీ వి హెచ్. ఎస్. వి. ఎ. మూర్తిరాజు, జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ వి హెచ్. వి. హెచ్. రామలింగయ్య, జిల్లా కలెక్టర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం గార్లతో కలసి భీమడోలు సమితిలోని గోపాలపురం గ్రామంలోని దుర్భిక్ష సహాయ విధితో చేపట్టిన రోడ్డు నిర్మాణ కార్యక్రమాలన్ని స్వయంగా తిలకించారు.

ఆ తర్వాత పూళ్ళ గ్రామంలో పంచాయతీ సమితి ఎలిమెంటరీ స్కూల్ భవనానికి ప్రారంభోత్సం చేశారు. ఈ భవన నిర్మాణానికి అమెరికా శాంతి దళంవారు 7500 రూపాయలు ఇవ్వగా భీమడోలు సమితిలోని పంచాయతీలు 2500 ఇచ్చినవి.

అయిదవ ఫైనాన్సు కమిషన్ సిఫారసులను అమలు జరిపిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడగలదని ఆయన అన్నారు

గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలను జయప్రదంగా అమలు జరపడానికి కృషి చేయాలని పంచాయతీరాజ్ సిబ్బందికి శ్రీ ఐ. జె. నాయుడు విజ్ఞప్తి చేశారు.

ఈ పథకు శ్రీ వి హెచ్. ఎస్. వి. ఎ. మూర్తిరాజు అధ్యక్షత వహించారు.

చైనా అణ్వస్త్ర పరీక్ష వాయిదా

తైపే, సెప్టెంబరు 30— హిందూ మహాసముద్రంలో జరపదలచిన రాకెట్‌తో అణ్వస్త్ర పరీక్షను కమ్యూనిస్టు చైనా వాయిదా వేసినట్టు చైనా పోస్టు ప్రకటించింది.

నిర్ణీత కార్యక్రమం ప్రకారం నేడో రేపో ఈ పరీక్ష జరగవలసివుంది.

కొన్ని వారాలపాటు ఈ పరీక్ష వాయిదా పడవచ్చునని తెలుస్తున్నది

సింకియాంగ్-రష్యా సరిహద్దులో ఉద్రిక్తత

తైపే సెప్టెంబర్ 30— తమ సైన్యాలను ఇటీవలసమీకరించిన దృష్ట్యా సింకియాంగ్, రష్యన్ సరిహద్దు పొడవునా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడినట్లు సెంట్రల్ న్యూస్ ఏజన్సీ ప్రకటించింది

కేరళ ప్రభుత్వం తన అదాయాన్ని పెంపొందించుకొనే నిమిత్తం రాష్ట్రంలో గుర్రపు ఎడెయిలను ప్రవేశపెట్టే విషయమై పరిశీలిస్తున్నట్టు తిరువేంద్రం వార్త.

మధ్యప్రదేశ్ మంత్రివర్గం విస్తరణ

ఇరువురు నూతన మంత్రుల పదవీ స్వీకారం

భోపాల్, అక్టోబరు 2— మధ్యప్రదేశ్ సంయుక్త విధాయక్‌దళ్ మంత్రివర్గంలో మరి ఇద్దరు కాంగ్రెస్ పార్టీనుంచి చీలివచ్చిన వారిని చేర్చుకొనడం జరిగింది.

మంత్రివర్గంలో కొత్తగా చేరినవారు శ్రీ రామచంద్రసింగ్‌జీదేవ్, శ్రీమతి ఆశాలత జాదవ్ మంత్రి.డిప్యూటీ మంత్రులుగా కొత్తగా చేరారు.

నిన్న సాయంత్రం పదవీస్వీకారం చేసిన వీరి ఇరువురితోను మంత్రివర్గ సంఖ్య 36 అవుతుంది. వీరిలో 17 మంది క్యాబినెట్ మంత్రులు తొమ్మిదిమంది స్టేట్ మంత్రులు. పదిమంది డిప్యూటీ మంత్రులు.

భూమిశిస్తు, ఋణాల వసూలు నిలిపివేత

రాజస్థాన్ మంత్రివర్గ నిర్ణయం

జైపూర్, అక్టోబరు 2— నీటి పారుదల సౌకర్యాలున్న ప్రాంతాలలో తప్ప మిగతా ప్రాంతాలలో భూమిశిస్తు, తక్కావీ సహకార బ్యాంకుల ఋణాల వసూలు ప్రస్తుతానికి నిలిపివేయాలని రాజస్థాన్ మంత్రివర్గం నేడు నిర్ణయించింది.

చెకొస్లావాకియాలో సోవియెట్ జోక్యం

అర్జెంటీనా విదేశాంగమంత్రి శ్రీమెండెజ్‌తో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చర్చలు

సర్వస్వతంత్ర దేశంగా ప్రాగ్ వర్ధిల్లాలని ఇండియా అభిలషిస్తున్నట్టు పునరుద్ఘాటన

బ్యూనోస్ ఎయిర్స్, సెప్టెంబరు 30—

చెకొస్లావాకియాలో సోవియెట్ జోక్యం విషయమై ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు అర్జెంటీనా విదేశాంగ మంత్రితో చర్చలు జరిపారు

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న ఇక్కడకు చేరుకున్నారు.

అర్జెంటీనా విదేశాంగ మంత్రి శ్రీ నికనార్ కోస్టామెండెజ్‌తో ప్రధాని శ్రీమతి గాంధి 25 నిమిషాలపేపు చర్చలు జరిపారు

సమావేశం ముగిసిన తర్వాత అర్జెంటీనా విదేశాంగమంత్రి నేడుపత్రికలవారితోమాట్లాడుతూ, చెకొస్లావాకియా సర్వ స్వతంత్రంగా వుండాలని ఇండియా అభిలషిస్తున్నట్టు శ్రీమతి గాంధి పునరుద్ఘాటించారని తెలియజేశారు.

ప్రపంచ రాజకీయాలను, ముఖ్యంగా చెకొస్లావాకియా పరిణామాలను గురించి తాము చర్చించినట్టు ఆయన చెప్పారు.

శ్రీమతి ఇందిరా గాంధి, శ్రీ కోస్టామెండెజ్‌లు చర్చలు జరుపుతున్న సమయంలో, ఇరు దేశాల మధ్య సాంస్కృతిక, వాణిజ్య సంబంధాల

"సాహిత్యలహరి" సంస్థ వార్షికోత్సవం

కాకినాడలో శ్రీ విశ్వనాథ సత్యనారాయణకు సన్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, అక్టోబరు 2 — "శ్రీ విశ్వనాథ సత్యనారాయణ సర్వతోముఖ ప్రతిభాశాలి. నవల, నాటకం, కావ్యం, పద్యం, గేయరచన మొదలైన ప్రక్రియల నెన్నటినో చేపట్టి, అన్నిటినీ అసాధారణమైన ప్రతిభను ప్రదర్శించారు. ఆయన నాకు గురువు. అని మొన్న ఇక్కడ "సాహిత్య లహరి" అష్టమ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన "కళా ప్రపూర్ణ" శ్రీ విశ్వనాథ సత్యనారాయణ సన్మాన సభకు అధ్యక్షత వహిస్తూ ఆచార్య దివాకర్ల వెంకటావధాని అభిభాషించారు.

సాహిత్యలహరి సహాయ కార్యదర్శి డాక్టరు చింతా మోహనరావు స్వాగతం పలికారు. గత సంవత్సరం లహరి కార్యకలాపాలను వివరిస్తూ కార్యదర్శి శ్రీ వేములకొండ శ్రీహరిరావు నివేదిక చదివారు.

సాహిత్యలహరి అధ్యక్షులు శ్రీ ఖానకీ ఖాని, ఉపాధ్యక్షులు శ్రీ సోమంచి సూర్యనారాయణ శర్మ, కోశాధికారి శ్రీ జి.వి.ఎస్. రాజు శ్రీ సత్యనారాయణను దండన కాంబాలాదులతో, నూతనపదవులతో సత్కరించారు.

కవి సమ్మేళనం

సాహిత్యలహరి అష్టమ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక కె. ఆర్. వి, కె. లైబ్రరీ హాలులో కవి సమ్మేళనం జరిగినది. శ్రీ ఖానకీ ఖాని అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు సోమంచి సూర్యనారాయణ శర్మ, రామకృష్ణ భరద్వాజ, తులసీ మోహన్, కె ప్రసాదవర్మ, డి. సి రాయ్, చైతన్య, ఎస్. అనంత పద్మనాభ శాస్త్రి కాకరాల కామేశ్వరరావు, వి. బి. రాజేంద్ర ప్రసాద్, పి. ఎల్, నరసింహ కవి, జ్ఞానానంద కవి, శ్రీమతులు వేదుల మీనాక్షీదేవి. అదివికొలను పార్వతి, కొండపల్లి కోటేశ్వరమ్మ తమ రచనలను వినిపించారు.

ప్రకాశం నగర్‌లో అనాథ శరణాలయం

మంత్రిచే దుప్పట్ల బహూకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

రాజమండ్రి, అక్టోబర్ 2— ప్రకాశం నగర్ పంచాయతీలో బిషప్ కె విజయరత్నం నిర్వహిస్తున్న అనాథ శరణాలయంలో ప్రత్యేక సమావేశం విన్న సాయంత్రం జరిగింది.

ఈ సమావేశానికి రాష్ట్ర ఆరోగ్య మంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్సారీ హాజరైనారు.

ఈ అనాథ గృహంలో యాభైయిమంది వున్నారని మంత్రికి బిషప్ తెలియజేశారు.

సమావేశానికి శ్రీ పార్థసారథి అధ్యక్షత వహించారు. మానవాళికి "సేవ" చేస్తున్న విదేశ "మిషనరీల"కు ఆయన కృతజ్ఞత తెలియజేశారు.

రాష్ట్ర సందేశం నివ్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ధామర్ వి హరి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో అనాథలను గృహవసతులు ఏర్పరచాలని అన్నారు.

అనాథ శరణాలయంలోని బాలబాలికలకు మంత్రి శ్రీ అన్సారీ దుస్తులను, దుప్పట్లను పంచిపెట్టారు.

శ్రీ కె. వి. జయరత్నం వందన సమర్పణ చేశారు.

తొలుత ఆరోగ్య మంత్రి కుష్ఠువ్యాధి గ్రస్తుల సహాయక కేంద్రాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంలో సబ్-కలెక్టర్ శ్రీ ఆర్. పార్థసారథి మాట్లాడుతూ, పరిసర ప్రాంతాలలో కుష్ఠు నిర్మూలనకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.

అదిమ జాతీయుల ప్రాంతాలలో కుష్ఠు నివారణ కేంద్రాలను స్థాపించాలని ఇందుకు దేవస్థాన నిధులను మరలించాలని ఆయన అన్నారు.

మండపేటలో శ్రీ సంకా సుబ్బారావు మృతి

తాడేపల్లిగూడెం, అక్టోబరు 2— తూర్పు గోదావరిజిల్లా మండపేటలో వర్తక ప్రముఖులు శ్రీ సంకా సుబ్బారావు 20 వ తేదీ రాత్రి తమ స్వగృహంలో మృతిచెందారు. ఆయనకు ఇద్దరు కుమారులు, కుమార్తె, ఇద్దరుసోదరులు. ఆయన వయస్సు 80 సంవత్సరాలు.

ఆయన మరణానికి విచార సూచకంగా పట్టణంలో నిన్న పండి, బంగారు దుకాణాలు, స్వర్ణకారుల దుకాణాలను, శ్రీ కృష్ణ టాకీస్‌ను, రైస్‌మిల్లులను మూసివేశారు.

మదురూరులో శ్రీ శంకర్‌బదిలీ సందర్భంగా వీడ్కోలు సభ

విజయవాడ, అక్టోబరు 2— ఇటీవల మదురూరులో జిల్లా కలెక్టరు శ్రీ టి ఎన్. శంకర్ వీడ్కోలు సభ జరిగింది.

ఈ సందర్భంలో శ్రీ రామనాథ తమ్మేపర్ శ్రీ శంకర్ ప్రజ్ఞాపాటవాలను కొనియాడారు.

మదురూరు సర్పంచ్ శ్రీ నాగనాథ్ తమ్మేవార్ మాట్లాడుతూ శ్రీ శంకర్‌బదిలీ కావడం దాదాకరమని అన్నారు.

ఆరోజునే విజయవాడ తహశీల్ ఆఫీసులో శ్రీ శంకర్‌కు వీడ్కోలు విందు జరిగింది.

పల్లెలు - బస్తీలు

వేటపాలెం : శ్రీ కొండవల్లిగంగయ్య మెమోరియల్ పరిషత్తు ఉన్నత పాఠశాల సారస్వత సంఘం ప్రారంభోత్సవం శ్రీ కొండపల్లి కృష్ణమూర్తి అధ్యక్షతన ఇటీవల జరిగినది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎ. బి. రామారావు వక్తలను పరిచయం చేశారు. శ్రీ అమ్ముతొగి జగన్నాథరాజు 'పారిజాతాపహరణం" గురించి ప్రసంగించారు. శ్రీ పోపిరాజు శేషగిరిరావు తాము రచించిన "ఏకావళి" కావ్యగానం చేశారు. విద్యార్థి నాయకుడు పి. సత్తిరాజు వందన సమర్పణతో సభ ముగిసినది.

కొవ్వూరు : ప్రాంచి లైబ్రరీ ఆవరణంలో రీరక్షు అసోసియేషన్ ఆధ్వర్యాన శ్రీ వాజపేయాజుల సుబ్బారాయుడు అధ్యక్షతన ఇటీవల సాహిత్య సమావేశం జరిగినది. లైబ్రేరియన్ శ్రీ ఎస్ లాల్ అహ్మద్ సభను ప్రారంభించారు. సర్వశ్రీ కోపల్లె రామారావు జయసూర్య శ్రీ కె కామేశ్వరరావు పి. జగన్నాథరావు, కె. నరసింహమూర్తి, వి.వి.వి.ఎస్. రామకృష్ణ, తులసీరామ్ సభలో ఉపన్యసించారు.

విజయనగరం : మొన్న ఇక్కడ విజయనగరం సబ్‌కలెక్టరు శ్రీ కె. స్వామినాథన్ ఆంధ్రప్రదేశ్ ఖాదీ పరిశ్రమ బోర్డు స్థానిక బాంబాడులో దసరా, గాంధీ జయంతి సందర్భంగా ఖాదీ విద్యార్థి ప్రత్యేక రిబేటు అమ్మకాలకు పారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా పలువురు పురప్రముఖులు హాజరయారు.

భద్రాచలం : ఇటీవల పాల్వంచ గ్రామ కాంగ్రెసుకు శ్రీ పోటు లక్ష్మీకాంతయ్య అధ్యక్షులు, శ్రీ పల్లభనేని నారాయణరావు ఉపాధ్యక్షులు, శ్రీ ఎల్. వెంకటేశ్వరరావు కార్యదర్శి, శ్రీ మిట్టపల్లి నాగభూషణం కోశాధికారిగా, శ్రీయుతులు బుద్దా రాఘవులు కె. వెంకటేశ్వరరావు, నూతి నరసయ్య, బి. భీమ, ఎ. హనుమంతరావు, ఇ, ఆదినారాయణ, సి. ఇక్రియా కార్యవర్గం సభ్యులుగా, శ్రీఅక్కినేని గోపాలకృష్ణయ్య అర్గనైజరుగా ఎన్నికయారు. శ్రీ అక్కినేని వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో శ్రీ ఎం. ప్రభాకరరావు అధ్యక్షతన ఎన్నికలు జరిగాయి.

అవనిగడ్డ సమితి స్వర్ణకారుల మహాసభ

అవనిగడ్డ, అక్టోబరు 2— కృష్ణాజిల్లా అవనిగడ్డ సమితి స్వర్ణకార సమ్మేళన్ మహాసభ ఇటీవల ఇక్కడ పంచాయతీ అధ్యక్షులు శ్రీ గద్దె వెంకట సత్యనారాయణ అధ్యక్షతన జరిగినది. బ్లాక్ స్వర్ణకార సమ్మేళన్ అధ్యక్షులు శ్రీ కాశీ రాధాకృష్ణమూర్తి స్వాగతం పలికారు ప్రధాన కార్యదర్శి శ్రీ చింతాడ దాలయాచారి. పార్లమెంటు సభ్యులు శ్రీమంతు రాజా యార్లగడ్డ అంకినీడు ప్రసాద్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు.

కృష్ణాజిల్లా రైతు కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ పనకా రాఘవయ్య, కృష్ణాజిల్లా వెనుకబడిన తరగతుల సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ నైకం సూర్యవర ప్రసాదరావు, కృష్ణాజిల్లా స్వర్ణకార సమ్మేళన్ అధ్యక్షులు శ్రీ చోడవరపు రాఘవాచార్యులు స్వర్ణకారులు పడుతున్న ఇబ్బందుల గురించి ఉపన్యసించారు.

కాళహస్తిలో కమ్యూనిటీ హాలు

నిర్మాణానికి సమితి నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాళహస్తి, అక్టోబరు 2— పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం ప్రెసిడెంటు శ్రీ కె. ఎ. రామిరెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగినది.

సమితి అధ్యక్షుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రభుత్వం ఇచ్చిన విరాళం ఇరవై అయిదు వేల రూపాయలతో జిల్లా పరిషత్తు ట్రావిలర్సు బంగాళా ఎదుట వారి భాగాలో సమితికి కమ్యూనిటీ హాలును నిర్మించడానికి పరిషత్తు వారిని భాగా ఉపకరంగా ఇవ్వవలెనని కోరారు.

ఎంపేడు ప్రాథమిక కేంద్రంలో మెడికల్ ఆఫీసరుకు గృహ వసతి అనుమతి దాత ఇచ్చిన ఎది వేల రూపాయల విరాళంతో నిర్మించడానికి ప్రభుత్వం విధించిన నిషేధపుటుత్తరువును సడలించి, ఉత్తరువు లిచ్చివలవలసినదిగా కోరారు.



ఈ ఏడాది వన్యమృగ సంరక్షణ వారోత్సవాలలో "శ్వాంప్‌డీర్" పరిరక్షణకు ప్రాధాన్య మివ్వబడుతున్నది ఇది మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ అడవులలో నివసించే లేడి ఈ రకం లేళ్ళ సంఖ్య క్రమంగా తగ్గిపోతున్నది.

సివిల్ సర్జన్ ప్రైవేట్ ప్రాక్టీసు

నిషేధించడం సరికాదని సివిల్ అసిస్టెంట్ సర్జన్ల సంఘం నిజామాబాద్ శాఖ అభిప్రాయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నిజామాబాద్, అక్టోబర్ 2— సివిల్‌సర్జన్ల ప్రైవేట్ ప్రాక్టీసును నిషేధించడంవల్ల ప్రజలకు ఏ మాత్రం ప్రయోజనం కలగలదని సివిల్ అసిస్టెంట్ సర్జన్ల సంఘం నిజామాబాద్ శాఖ అభిప్రాయం వ్యక్తపరచింది

1968-69 సంవత్సరానికి కార్యవర్గ సభ్యులుగా ఈ క్రిందివారు ఏకగ్రీవంగా ఎన్నికయారు.

డాక్టర్ ఎస్. భాస్కరరెడ్డి అధ్యక్షులు. డాక్టర్ వి. శేషగిరిరావు, ఉపాధ్యక్షులు డాక్టర్ ఆర్. నాగభూషణం కార్యదర్శి. డాక్టర్ వి. బి. ఎస్. నాయుడు సంయుక్త కార్యదర్శి డాక్టర్ నాక్‌హుస్సేన్, కోశాధికారి.

రాజమండ్రి కౌన్సిల్ సమావేశం నుంచి సభ్యుల వాకౌట్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, అక్టోబరు 2— రాజమండ్రి పురపాలక సంఘ సమావేశాన్ని బాయిదా వేసినందుకు అధ్యక్షుని వర్గానికి చెందిన శ్రీ బేరి ముత్యాలరెడ్డి అభ్యంతరం తెలియజేసినందుకు విరసనగా డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావు నాయకత్వంలో పద్నాలుగు మంది సభ్యులు విన్న వాకౌట్ చేశారు.

అజెండాలోగల 83 అంశాలలో నలభై మూడింటిని చర్చించడానికే నాలుగుగంటలు పట్టిన కారణంచేత ముఖ్యమైన ఏ రెండింటికో చర్చించిన తనంతరం సభనువాయిదా వేయవలసిందని డాక్టర్ నాగేశ్వరరావు అధ్యక్షుని కోరారు.

అయనచేసిన ప్రతిపాదనపై చైర్మన్ అంగీకారం తెలియజేయగా శ్రీబేరి ముత్యాలరెడ్డి అభ్యంతరంచెప్పారు, అంశంతరువాత అంశంచొప్పున అజెండా కార్యక్రమమంతా పూర్తిచేయాలని. సమావేశంలో వ్యవహారం నడుస్తూవుండగా వాయిదావేసే అధికారం చైర్మన్‌కు కూడా లేదని శ్రీ రెడ్డి వక్కాణించారు.

సమావేశం ప్రారంభమైన తరువాత మునిసిపల్ సెక్రటరి కొంతసేపు మాత్రమే వుండి అనంతరం వెళ్ళిపోయారు.

ప్రతి అధికోత్పత్తికి ప్రయోగాత్మక పథకం

ములుగు సమితి రైతుల సభలో జిల్లా అధికారి వివరణ

ములుగు, అక్టోబరు 2— వరంగలు జిల్లా ములుగు పంచాయతీ సమితి ప్రాంతం ప్రతి ఉత్పత్తిదారుల సభ ఇటీవల ఇక్కడి నెరసంపేటలో జిల్లా వ్యవసాయాధికారి శ్రీ సుధాకరరెడ్డి ఏర్పాటు చేశారు, సమితి ప్రెసిడెంటు శ్రీ వై. పిచ్చిరెడ్డి అధ్యక్షతవహిస్తూ సమితి ప్రాంతంలో ఉత్పత్తి అవుతున్న ప్రతికి సరయిన కొనుగోలు వసతులు లేనందున రైతులకు ప్రోత్సాహం లభించడం లేదన్నారు.

తహశీల్‌దారు శ్రీ జి. జనార్దనరెడ్డి, సమితి అభివృద్ధి అధికారి శ్రీ ఎన్ ఎల్. నారాయణరావు, సహకార సంఘాల డిప్యూటి రిజిస్ట్రార్ రైతులకు అనుకూల సూచనలు ఇచ్చారు హాజరయిన సభ్యులు పెక్కు విషయాలను చర్చించారు.

ప్రభుత్వం, ఆజంజాహి మిల్స్ వారు ప్రతి ఉత్పత్తిదారునికి ఎకరాకు రెండు వందల మేరకు ఋణం ఇచ్చి సహాయపడవలెనని, జిన్నింగ్ మిల్లును ఆజంజాహిమిల్లు వారే నిర్వహించి మార్కెటు రేటుకు సమానంగా స్థానిక రైతులనుంచి ప్రత్తిని కొనడానికి హామీ ఇవ్వవలెనని ప్రతిపాదించారు.

ఏ సమితిలో అయినా సరే అయిదు వేల ఎకరాలను ప్రతి కింద సాగుచేస్తే అక్కడ ప్రైవేట్ ప్రాజెక్టు పథకానికి అవకాశం వున్నదని జిల్లా వ్యవసాయ శాఖాధికారి తెలిపారు.

ఆజంజాహి మిల్స్ తరపున సభకు ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చిన శ్రీ నెవదన్. శ్రీ ఎం. సి. చేనియన్ మిల్లువారు రైతులకు మేలు కలగడానికి కృషి చేయగలరని వాగ్దానం చేశారు.

జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ రాయపు రాజు కూడా సభలో పాల్గొన్నారు.

పిఠాపురంలో యంగ్‌మెన్స్ క్లబ్బు కార్యవర్గం ఎన్నిక

పిఠాపురం, అక్టోబరు 2— స్థానిక యంగ్‌మెన్స్ క్లబ్బువారి సర్వసభ్య సమావేశంమొన్న రైల్వే గ్రౌండ్స్‌లో జరిగినది. ఈ కింది నూతన కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకొన్నారు:

శ్రీ పి. ఎస్, రాంబాబు కార్యదర్శి. శ్రీ కె, ఆర్, కె. స్వామి సహాయక కార్యదర్శి, శ్రీ వి, పాపారావు, శ్రీ జి. గణేశ్వరరావు, శ్రీ ఎస్. అప్పారావు సభ్యులు.

టైప్‌రైటింగ్ పరీక్షా కేంద్రం

పిఠాపురం, అక్టోబరు 2 — టైప్ రైటింగ్, షార్ట్‌హాండ్ పరీక్షలను పిఠాపురంలో నిర్వహించడానికి పిఠాపురం సెంటరుగా గుర్తిస్తూ టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరెక్టరు అనుమతిని మంజూరు చేశారు దీనివల్ల పిఠాపురం, ప్రత్తిపాడు, పెద్దాపురం తాలూకాలలోని విద్యార్థులు కాకినాడ వెళ్ళ నవసరంలేకుండా పిఠాపురంలోనే పరీక్షకు హాజరయ్యే సౌకర్యం కలిగినది.

కర్నూలులో బియ్యం, గోధుమల సప్లయి

పంచదార కార్డులపై జరగగలదని ఆర్.డి.ఓ. వివరణ

కర్నూలు, అక్టోబర్ 2— అక్టోబరు రెండు నుంచి కర్నూలు పట్టణంలో పంచదార కార్డులు వున్న వారందరికీ, కార్డులో కేటాయించబడిన పంచదార ప్రమాణంతో నిమిత్తం లేకుండా పదిహేను కిలోల బియ్యం, పది కిలోల గోధుమలు లేకపోతే రెండు దశలలో తీసుకొనవచ్చును.

ఈ సంగతిని కర్నూలు ఆర్, డి, వో, శ్రీ ఎస్. నాగభూషణరావు తెలియజేస్తూ ఆహార ధాన్యాల ధరలు పెరుగుదలను ఎదుర్కొనేందుకు ఈ చర్య తీసుకొనడం జరిగిందని అన్నారు.

బియ్యం వ్యాపారికి సంవత్సరం శిక్ష

లారీ డ్రయివరు, క్లీనరు, బ్రోకరుకుకూడా కాళహస్తిలో జరిమానాల విధింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాళహస్తి, అక్టోబరు 2— స్థానిక జుడిషియల్ ఫస్టుక్లాసుమేజిస్ట్రేట్ శ్రీ టి.వి. వీరరాఘవయ్య మొన్నతీర్పుచెబుతూ మురక ధాన్యాల రవాణా ఉత్తర్వుకింద మద్రాసు వ్యాపారి శ్రీ కె. ఎ. ఉమర్ మొగలూర్‌కు రెండువేల రూపాయల జరిమానా, సంవత్సరం కఠిన శిక్ష; లారీ డ్రయివరుకు రు. 500/—అపరాధం, సంవత్సరం శిక్ష, బ్రోకరు ఫ్రీ. సుబ్రహ్మణ్యంకు రు. 500/— అపరాధం, సంవత్సరం కఠినశిక్ష, లారీ క్లీనరు ఎస్. మునుస్వామికి రు. 250/— అపరాధం, నెల కఠినశిక్ష విధించారు.

85 బస్తాల ధాన్యాన్ని ఆంధ్రనుంచి మద్రాసుకు లారీలో పర్మిట్ లేకుండా రవాణా చేశారనే నేరాన్ని వీరిపై ఆరోపించారు.

ప్రాసిక్యూషన్ తరపున శ్రీ కె. నారాయణరెడ్డి వాదించగా, ముద్దాయిల తరపున శ్రీయుతులు కె. రామమూర్తి, అల్లాడి రామకృష్ణ, ఆర్. సుబ్రహ్మణ్యంరెడ్డి టి చెంచురెడ్డి హాజరయారు.

చిలకమర్తివారి దేశ సేవలు

రాజమండ్రి సభలో ప్రస్తుతి

రాజమండ్రి, అక్టోబరు 2— స్థానిక కృష్ణారావుపేట యువజన సంఘం ఆధ్వర్యాన ఇటీవల ఇక్కడి శ్రీ వీరేశలింగం విద్యాన గ్రంథాలయంలో శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులు జయంతి జరిగినది. సభకు శ్రీ బండారు నారాయణరావు అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ కొట్టాపు లక్ష్మణ్యమి శ్రీ చిలకమర్తి కవిగా, నాటకకర్తగా, సంఘ సంస్కర్తగా, జాతీయోద్యమవాదిగా తెలుగు జాతికి చేసిన సేవలను ప్రస్తుతించి, శ్రీ వీరేశలింగంపంతులు నడిపించిన ఉద్యమాలను ముందుకు తీసుకొనిపోయిన మహనీయుడని" శ్లాఘిస్తూ అంజలి ఘటించారు.

శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహంపంతులు సాహిత్య సేవలను ఉగ్గడిస్తూ, శ్రీ నేమాల వీరాస్వామి, శ్రీ బండారు నారాయణరావు ప్రసంగించారు.

అర్ధ శతాబ్దిపాటు ఆంధ్ర దేశానికి శ్రీ చిలకమర్తి చేసిన బహుముఖ సేవలకు చిహ్నంగా తపాలా బిళ్ళను ప్రచురించవలసిందిగా కేంద్ర ప్రభుత్వంవారిని అభ్యర్థిస్తూ తీర్మానించారు.

శ్రీ వానపల్లి పెద అప్పారావు వందన సమర్పణంలో సభ జయప్రదంగా ముగిసినది.

గాజులరేగ సత్యాగ్రహం

విజయనగరం, అక్టోబరు 2 — ఇక్కడికు సమీపానవున్న గాజులరేగలోగల "సత్యాగ్రహం" ధర్మకర్త శ్రీ సత్యానంద స్వామి తెచ్చిన దానాన మొన్న స్థానిక సబార్డినేట్ జడ్జి శ్రీ జమాలుద్దీన్ సాహెబ్ తోసిపుచ్చుతూ సత్యాగ్రహం హిందు మత దేవాదాయ, ధర్మదాయ చట్టం 1951 కింద ప్రత్యేక ధర్మాదాయమని తీర్పు ఇచ్చారు.

ప్రతివాది తరపున గవర్నమెంటు ప్లీడరు శ్రీ కాడేగు సూర్యనారాయణమూర్తి వాది తరపున ఎర్రకేటు శ్రీ పంతుల నరసింగరావు వాదించారు.

పాతపట్నం మాజీ సర్పంచ్ చేనిధుల దుర్వినియోగం

రెవెన్యూబోర్డు సభ్యునికి జిల్లా స్వతంత్రపార్టీ కార్యదర్శి లేఖ

పాతపట్నం, అక్టోబర్ 2— శ్రీకాకుళం జిల్లా స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ పైలా సుబ్బారావు పాతపట్నం ఎంపయతీ సభ్యులు శ్రీ ఎల్. నరసింహం రెవెన్యూబోర్డు మొంటి మెంబరు శ్రీ బి జె. నాయుడుకు ఒక లేఖవ్రాస్తూ అందులో ఇలా పేర్కొన్నారు.

"ఆడిట్ పార్టీవారి నివేదికను ప్రాతిపదికగా చేసికొని పాతపట్నంలో మాజీ సర్పంచ్‌పైన, ఇతరులపైన అరోపణ చేయడం జరిగింది. 1964 నుంచి ఈ అభియోగం పోలీసులవద్ద పదివుంది. కొన్ని చారిషీట్లు తయారుచేయబడి మునిసిఫ్ మేజస్ట్రేటుకు పంపబడినట్టు, రికార్డులకోసం పాతపట్నం సబ్ ఇన్‌స్పెక్టరుకు వాటిని పంపినట్టు దర్యాప్తులవలన తెలిసింది.

"పాతపట్నం మాజీ సర్పంచ్‌పై నకూడా కొన్ని అరోపణలువున్నాయి పంచాయతీ నిధులను దుర్వినియోగం చేశారన్న అభియోగం నిలు కలెక్టరు, ఇతరులపై మోపబడింది. పరిస్థితి ఇలా వుండగా మేము పాతపట్నం అడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేటుకు ఒక అరోపణ పిటిషన్ పెట్టాము."

"కొన్ని నెలలు గడచినా సబ్-ఇన్‌స్పెక్టరు ఇంత వరకు ఎటువంటి చర్య తీసుకోలేదు. ఆయనను కలుసుకొని నివేదికను పంపవలసిందని మనవి చేశాము. ఫలితం లేక పోయింది."

"ఈ వ్యవహారం చాలాకాలం నుంచి అపరిష్కృతంగా సబ్ ఇన్‌స్పెక్టరు వద్ద పడి వున్నందున వెంటనే చర్య తీసుకొనవలసిందిగా కోరుతున్నాము"

పాలేరు ప్రాజెక్టు కర్షక సమ్మేళన్ సమావేశం

నేలకొండపల్లి, అక్టోబరు 2— మొన్న పాలేరు ప్రాజెక్టు కర్షక సమ్మేళన్ కార్యవర్గం సమావేశం శ్రీ నాగుబండి సత్యనారాయణ అధ్యక్షతన జరిగినది.

రైతులకు మేలు రకాల విత్తనాలను సరఫరా చేయవలెనని, రైతులకు ఋణాలను తొందరగా మంజూరుచేసే సౌకర్యాన్ని ప్రభుత్వం వెంటనే కలుగచేయవలెనని వీరు తీర్మానించారు.

శ్రీ పేలుసల సత్యనారాయణ వందన సమర్పణంతో సమావేశం ముగిసినది.

మాసపత్రిక నిర్వహణకు వేములవాడ రాజ రాజేశ్వరి దేవస్థానంవారి నిర్ణయం

వేములవాడ అక్టోబరు 2—స్థానిక శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం ట్రస్టీబోర్డు సమావేశం ఇటీవల అధ్యక్షులు శ్రీ సిహెచ్. వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగినది.

దేవస్థానం తరపున మాసపత్రికను ప్రచురించడానికి రెండు వేల రూపాయలను కేటాయించారు. స్మార్త సత్కర్మానుష్ఠాన విద్యాభివృద్ధి ప్రణాళికకు కూడా అయిదు వేలను కేటాయించారు.

'మా ఆర్. డి. ఓ. ను బదిలీ చేయవద్దు'

ఆయన మంచి పరిపాలకుడని, ప్రభుత్వానికి పెద్దాపురం మునిసిపల్ కౌన్సిల్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, అక్టోబరు 2— మొన్న ఇక్కడ జరిగిన పెద్దాపురం పురపాలక సంఘం అత్యవసర సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీ డి. శివప్రసాద్ బదిలీని నిలుపుదల చేయించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఆర్.డి ఓ.గా వచ్చిన స్వల్ప వ్యవధిలోనే శ్రీ డి శివప్రసాద్ ప్రజలలో ప్రత్యేక సంబంధాలను పెంపొందించుకొని. పౌర సరఫరాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ డివిజన్‌లో ఆహార ధాన్యాలను సక్రమంగా పంపిణీచేస్తూ ఆదర్శ పాలన సాగిస్తున్నందుకు మునిసిపల్ కౌన్సిల్ తన తీర్మానంలో ఆయనను అభినందించినది.

పురపాలక సంఘం అత్యవసర ప్రత్యేక సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించిన ఈ ఒకే ఒక తీర్మానాన్ని మునిసిపల్ కౌన్సిల్ వైస్-చైర్మన్ శ్రీ చల్లా రామారావు, మరి 11 మంది కౌన్సిలరులు ప్రతిపాదించారు.

సమావేశం ఎజండాలోని అంశం ఇదిఒక్కటే.

తిరుపతిలో చిల్పుల సంఘానికి కార్యనిర్వాహకవర్గం ఎన్నిక

తిరుపతి, అక్టోబరు 2— ఆంధ్ర ప్రాచ్య శిల్పకళా నిపుణుల మహాసంఘం మహా సభ ఇటీవల ఇక్కడి మూడవ ధర్మ సత్రంలో జరిగినది.

ఈ సంస్థకు అధ్యక్షులుగా తిరుపతి శిల్ప శిక్షణా కేంద్రం ఎస్టేట్సర్ శ్రీ టి రామ్మూర్తి ఉపాధ్యక్షులుగా, స్కూల్ అసిస్టెంటు కార్యదర్శిగా శ్రీ వి. అమరలింగా చార్యులు. సహాయ కార్యదర్శిగా శ్రీ సి. ఈశ్వరయ్య, కోశాధిపతిగా శ్రీ కె. రామాచారి, సహాయ కోశాధిపతిగా శ్రీ జె. కుబేరయ్యను ఎన్నుకున్నారు.

కడప పరిషత్ అత్యవసర సమావేశం

అరుమగ్ర చర్చతో ముగింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప, అక్టోబర్ 2— కడప జిల్లా బృహత్పరిషత్తుకు పర్యందడాపికై ఇటీవల పరిషత్ అధ్యక్షులు డాక్టర్ డి ఎస్. రెడ్డి అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. అయితే ఈ సమావేశంలో పెక్కుమంది సభ్యులు ప్రణాళికను సమర్థించనందువలన అసంపూర్ణంగా చర్చ జరిగిన తరువాత ముగిసినది.

ఈ ప్రణాళికను ఒక్క పంచాయతీ సమితి అధ్యక్షులకే ఎందుకు పంపించిందీ ప్రజా ప్రతినిధులను, పార్టుమెంటు సభ్యులను ఎందుకు పంపలేదని శాసనసభ్యులు శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి ప్రశ్నించారు.

తయారుచేయబడిన ప్రణాళిక సంపూర్ణంగా గాని సమగ్రంగాగాని లేదని, ఇంకా మెరికొన్ని మార్పులు జరుగవలసివున్నదని అంతేకాని ప్రజా ప్రతినిధులను సరళుచేయరాదన్నది తన అభిమతం కాదని, జిల్లా అభివృద్ధి మండలి సమావేశంలో ప్రణాళికను ప్రవేశపెట్టబోయే ముందు అందరి అభిప్రాయాలు, సంభాషణను తీసుకొనగలనని కలెక్టర్ రెడ్డెన్ ఎం. వి. రావు సమాధానం చెప్పారు.

జేబు దొంగకు రెండేళ్ల శిక్ష

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి

నిజామాబాద్, అక్టోబరు 2— ఇంతకు ముందు ఎన్నోసార్లు దొంగతనం నేరాలకు జైలుకు వెళ్లి వచ్చిన జేబు దొంగ రాములును దొంగతనం చేశాడనే నేరంపై రైల్వే పోలీసులు అరెస్టుచేసి మునిసిఫ్ మేజిస్ట్రేటు కోర్టులో హాజరుపరచగా 379 ఇ.పి.సి. చట్టం ప్రకారం అతనికి మొన్న రెండు సంవత్సరాల జైలు శిక్షను విధిస్తూ తీర్పు చెప్పారు.

ఆకాశవాణి

శుక్రవారం అక్టోబర్ 4

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, శుభోదయం, 6.10 భక్తిరంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 మాతృముక్తావళి, 6.50 పొంగళినులు 7.00 తెలుగులో వార్తలు, 7.15 గాంధీమార్గము, 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, ఫిల్మ్ సంగీతం, 1.00 తరుణీమండలి, 1.30 ఆంగ్లములో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, 2.01 చిత్రతరంగిణి ఫిల్మ్ సంగీతం సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లములో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 లలితసంగీతం, 6.30 చిత్రతరంగిణి. ఫిల్మ్ సంగీతం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 ఎంటసీమలు, 7.45 గాంధీజీగురించి, 8.00 యువసాహితి, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ఢిల్లీ నుంచి రిలే, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం, మంగళధ్వని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 భక్తిరంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గాంధీ మార్గం, 7.40 స్వరవల్లరి, 7.45 స్తుతిమాల, 7.55 మాతృముక్తావళి, 8.00 ఆంగ్లంలో వార్తలు, 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 తర

బళ్లారిలో భారీ వర్షాలు

బళ్లారి, అక్టోబర్ 2— పట్టణంలోని మిల్లర్ పేట ప్రాంతంలో ఒక టీ దుకాణం కప్పు భారీ వర్షాలవల్ల కూలిన సంఘటనలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. మరి ఏడు మంది గాయపడ్డారు.

గాయపడిన వారందరి పరిస్థితి చాలా విషమంగా వున్నట్టు తెలుస్తున్నది.

ఎక్కువ నున్నగా గడ్డముచేయుటకు
రెండు వైపులా పదును కలదు
రేజరులో విరిగిపోదు
చాల కాలము మన్నుతుంది

సౌఖ్యముగా గడ్డము చేసుకొనుటకు ఎల్లప్పుడూ జెనిత్ బ్లేడులనే వాడండి
హింద్ రేజర్ & బ్లేడ్ కం. ప్రైవేట్ లి.
hrb/104 ti

రాష్ట్రపతి విజయవాడ కార్యక్రమం

విజయవాడ, అక్టోబర్ 2— రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ అక్టోబర్ 8వ తేదీ ఉదయం 10-05 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో చేరగలరు. 10-51 గంటలకు ఆయన విజయవాడ గాంధీ కొండను సందర్శిస్తారు.

విమానాశ్రయం, గాంధీకొండపై జరిగే సమావేశాలకు హాజరయ్యే వ్యక్తులకు అనుమతి పత్రాలు అవసరం. అనుమతి పత్రాలతో అక్టోబర్ మూడవ తేదీలోపుగా విజయవాడ సబ్‌కలెక్టర్‌కు గాని, కృష్ణా జిల్లా పోలీస్ సూపరింటెండెంట్‌కు గాని దరఖాస్తులు పంపుకొనవలెనని సబ్‌కలెక్టర్ శ్రీ వి. రావు తెలియచేస్తున్నారు.

బొంబాయి, అక్టోబరు 2— పెట్రోలు శుద్ధి కర్మాగారంవద్ద పెద్దఎత్తున పెట్రోలియంనుంచి మాంసకృత్తులనుత్పత్తిచేయడానికి తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నవని దేశంలో ప్రథమ పర్యాయం ఇట్టి ప్రయత్నం జరుగుతున్నదని గుజరాత్ పెట్రోలు శుద్ధి కర్మాగారం జనరల్ మేనేజర్ శ్రీదాసుగుప్తా మొన్న పత్రికలవారికి వెల్లడించారు.



మా తండ్రిగారు శ్రీ వడ్లపట్ల పాండురంగారావుగారు
ది. 26-9-68 రాత్రి స్వర్గస్థులైనారు. పెద్దఖర్మ ది. 6-10-68 ఆదివారం కొవ్వలిలో మా స్వగృహమున జరుగును. ఇట్లు,
వడ్లపట్ల వెంకట సత్యన్నారాయణ వరప్రసాద్, నిమ్మగడ్డ నాగశిరోమణి



rinted and Published by K L. N Pras-
Andhra Printers Ltd, Vijayawad-2.
Editor: Narla Venkatswara Rao.

నాల్గవ ప్రణాళికలో గ్రామీణ వైద్యసౌకర్యాలకుప్రాముఖ్యం

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

హైదరాబాద్, అక్టోబర్ 2— నీటి పారుదల, విద్యుచ్ఛక్తి పథకాలకు ప్రత్యేక కేటాయింపులకు తోడు, గ్రామీణ ఆరోగ్య, వైద్య కార్యక్రమాలకుకూడా చతుర్థ ప్రణాళికలో రాష్ట్రప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

ఇక్కడి గాంధీ ఆస్పత్రి మెటర్నిటీ వార్డుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన గావించారు

"జిల్లా, తాలూకా ఆస్పత్రులకు తగిన నిధుల కేటాయింపు జరగడంలేదు. కొన్ని తాలూకా ఆస్పత్రులలో మందుల సరఫరాకు కూడా నిధులు చాలడంలేదు.

"గ్రామీణ ప్రాంతాలలోని ఆస్పత్రులకు ఇంకా ఎక్కువగా కేటాయింపవలసిన అవసరం వున్నది. అంటే, పట్టణాలలోని ఆస్పత్రులను నిర్లక్ష్యం చేస్తామని దీని అర్థం కాదు." అని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

"రాష్ట్రంలో డాక్టర్ల కొరతలేదు, అయితే అనుభవజ్ఞులైన డాక్టర్లు గ్రామ ప్రాంతాలకు వెళ్ళడానికి అయిష్టత చూపుతున్నారు. ప్రజాభిప్రాయం మన్నించి వీరు కూడా ఏ మారుమూల ప్రాంతాలకయినా వెళ్ళవలసినస్థితివస్తుంది" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

గ్రామాలలో మంచినీటి సౌకర్యాల విషయంలో గాంధీశత జయంతి ఉత్సవాల సందర్భంగా తగు ప్రాధాన్యత కల్పించదలచిగలదని స్పష్టపరచారు.

సభకు అధ్యక్షత వహించి, స్టీమ్ లాండ్రీ వర్క్‌షాప్‌కు ప్రారంభం కావించిన రాష్ట్ర. ఆరోగ్య, వైద్యశాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్సారీ, బెడ్ పేషెంట్ వార్డుకు నిధులు సమకూర్చాలని ఆస్పత్రి వారు చేసిన విజ్ఞప్తిని తాము పరిశీలించగలమని హామీ ఇచ్చారు.

వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ శ్రీ బి. భూషణరావు అతిథులకు స్వాగతంచెప్పారు.

ద్వారకా పరాద్ వార్డుకు శ్రీ జె. వి. నరసింగరావు, ప్రీమెచ్యూర్ బేబీస్ వార్డుకు శ్రీమతి రాధమ్మ బ్రహ్మానందరెడ్డి శంకుస్థాపన గావించారు.

ఈ వార్డుల నిర్మాణానికి కొందరు భాషాపేత్తలు విరాళాలు ఇచ్చారు.

"శంకుస్థాపనలు అయినా చేయండి"

ముఖ్యమంత్రి ఉద్బోధ

హైదరాబాద్, అక్టోబరు 2— "గాంధీ శతజయంతి సందర్భంగా కనీసం శంకుస్థాపనలయినా చేయండి. గాంధీజీ పేరు మీదుగా ఈ ఏడు ప్రారంభించిన ఏ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం పూర్తిచేయకుండ వదలిపెట్టదు" అని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ఇక్కడి గాంధి ఆసుపత్రి వద్ద వరలో ప్రవంగిస్తూ, అదనపునిధులకోసం సూపరింటెండెంటు చేసిన విజ్ఞప్తిని ప్రస్తావించి, గాంధిపేరుతో నెలకొల్పిన ఈ ఆస్పత్రికి చాల సహాయం చేశామని, అయితే చేయవలసినది ఇంకా ఎంతయినా వున్నదని ఆయన పేర్కొన్నారు.

ముఖ్యంగా గాంధి శతజయంతి సందర్భంగా ఎంతో కృషి జరగాలని ఆయన అన్నారు.

హైదరాబాద్ టెక్నికల్ కమర్షియల్ ఇన్‌స్టిట్యూట్ పోటీలు

విజేతలకు ఇచ్చే బహుమతుల వివరాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 2— హైదరాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ కమర్షియల్ ఇన్‌స్టిట్యూట్‌వారు నిర్వహించిన పరీక్షలలో ఛాంపియన్‌లకు 110 రూపాయలు విలువ గల బంగారు పతకాలను శ్రీయుతులు మామిడిపూడి ఆనందం, వి.హెచ్.జి. కృష్ణమూర్తిగారలు ప్రకటించారు. తెలుగు షార్ట్‌హాండ్‌లో పద్మభూషణ్ మామిడిపూడి వెంకటరంగయ్య గోల్డ్ మెడల్ (2) తెలుగు టైప్ రైటింగ్‌లో చోడవరపు చంద్రశేఖరరావు స్మారక స్వర్ణ పతకం.

మామూలుగానే ఇంగ్లీషులో టైప్ రైటింగ్ షార్ట్‌హాండ్ పోటీలు (2) ఇంగ్లీషు తెలుగులో స్పీడు పరీక్ష (3) ఇంగ్లీషు టైప్ రైటింగ్‌లో అడ్వాన్స్ స్టేజ్ పరీక్షలు నవంబరు 10 నుంచి జరుగుతాయి.

విజేతలకు బంగారు పతకాలు. ద్వితీయ స్థానం పొందిన వారికి బంగారం పొదగబడిన వెండి పతకాలు స్పీడ్ పరీక్షలోను, అడ్వాన్స్ స్టేజ్ పరీక్షలలోను మొదటి తరగతిలో మొదట వచ్చిన వారికి వెండి పతకం, గార్రిడ్ కుర్చీలు బహూకరించబడతాయి.

దరఖాస్తులు స్వీకరించడానికి అక్టోబర్ 10 చివరి తేది.

న్యూఢిల్లీ, అక్టోబర్ 2— ఇంద్రప్రస్థ భవన్‌లో పోలీసులు లాఠీచార్జీ చేసిన సంఘటనపై వెంటనే న్యాయవిచారణ జరిపించాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ మధులిమాయే నిన్న కోరారు.

ఇండియా ఎగుమతులలో పెరుగుదల

1967-68 లో 1198.7 కోట్ల మేరకు కలవట

న్యూఢిల్లీ, అక్టోబర్ 2— ఇండియా ఎగుమతులు 1967-68 లో 1198.7 కోట్ల రూపాయల మేరకు పెరిగినవి. 1947-48లో ఈ ఎగుమతులు 408.5 కోట్ల మాత్రమే.

ఎగుమతుల అభివృద్ధికి తేలికపాటి ఇంజనీరింగ్ ఉత్పత్తులు ప్రముఖ పాత్ర వహించినవి,

సైకిళ్ళు, కుట్టు మిషన్లు, నూలు వస్త్రాలు, పాదరక్షలు, ఉక్కు గొట్టాలకు పారిశ్రామికంగా బాగా అభివృద్ధి చెందిన వనుకుంటున్న అమెరికా, రష్యా, బ్రిటన్‌లలో బాగా గిరాకీ వున్నది.

మూడు అభివృద్ధి ప్రణాళికల ఫలితంగా 1948-49 ధరల ప్రకారం జాతీయ ఉత్పత్తి 9100 కోట్ల నుంచి 14,950 కోట్ల రూపాయలకు పెరిగింది. 1960-61 ధరలకు ప్రాతిపదికగా చేసుకుంటే 1966-67 లో ఇది 15,271 కోట్లు.

ఉక్కు ఎగుమతుల అభివృద్ధి

కేంద్ర మంత్రి నేథీ వివరణ

బొంబాయి, అక్టోబర్ 2— ఉక్కు ఎగుమతులు క్రమంగా అభివృద్ధి చెందుతున్నట్టు కేంద్ర ఉక్కుశాఖ స్టేట్ మంత్రి శ్రీ పి. సి. నేథీమొన్న తెలియజేశారు.

ఉక్కు ఎగుమతులు 1965లో తొమ్మిది కోట్ల మేరకు హెచ్చుగా, గత ఏడాదిలో, 25 కోట్లకు హెచ్చాయని ఆయన చెప్పారు. ప్రస్తుత సంవత్సరంలో ఉక్కు ఎగుమతులు రు. 53 కోట్లకు హెచ్చగలవని భావిస్తున్నట్టు ఆయన తెలియజేశారు.

బొంబాయి ఇనుప వర్తక సంఘం 18 వ వార్షిక సర్వసభ్య సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ నేథీ పై విధంగా అన్నారు.

సంఘం ప్రెసిడెంట్ శ్రీ ఆయంతిలాల్ షా అధ్యక్షత వహించారు.

ఈ ఏడాది రైలు పట్టాలను సూడాన్‌కు, మరికొన్ని దేశాలకు ఎగుమతి చేయడం జరుగుతున్నట్టు ఆయన చెప్పారు.

ఆందోళనకు రాష్ట్ర ఎన్.జి.ఓల నిర్ణయం

హైదరాబాద్ నగర శాఖ సమరన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 2 — రాష్ట్ర ఎన్.జి.ఓ.ల సంఘం నగరశాఖ కార్యవర్గ సమావేశాలు రెండు రోజులపాటు ఇక్కడ జరిగాయి. రిట్రెంచ్‌మెంటు, ప్రతీకార చర్యలు, అధిక ధరలు వంటి సమస్యలపై ప్రభుత్వం దృష్టి మరలించడానికిగాను అక్టోబరులో ఆందోళన జరపాలన్న రాష్ట్ర సంఘం నిర్ణయాన్ని ఈ సమావేశంలో బలపరచారు.

ఒక ప్రతినిధి తమనిర్ణయాన్ని వివరిస్తూ, ఆంధ్రప్రదేశ్ ఉద్యోగులు పెంచిన కరవు భత్యం పూర్తిగా డబ్బు రూపంలో పొందలేకపోతున్నారని చెప్పారు. అందులో సగం ప్రావిడెంటు ఫండ్ క్రింద తగ్గించబడుతున్నదని చెప్పారు.

"కరవుభత్యం సవరణ ఇంతవరకు జరగలేదు. సిటీబస్సు కన్సెషన్ ఛార్జీలు పెంచాలన్న ప్రభుత్వ నిర్ణయం తక్కువ జీతాలు వచ్చే ఉద్యోగులపై దెబ్బతీస్తుంది" అని ఆయన అన్నారు.

"గత రెండు నెలలలోను నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వ రిట్రెంచ్‌మెంటు విధానం భయాందోళనను వ్యాపింపచేస్తున్నది. నగరశాఖ అధ్యక్షులు శ్రీ రాజగోపాల్‌ను బదిలీచేయడం, శ్రీ ఎ. శ్రీరాములు డిప్యుటేషన్ కాలం పొడిగించడానికి విరాకరించడం, నిబంధనల నతిక్రమించాడన్న ఆరోపణతో ఆయనపై చార్జిషీటు దాఖలు చేయడం ఇవన్నీ సంఘాన్ని విడుదలపరచడానికి ప్రభుత్వంగైకొంటున్న చర్య" లని ఆయన అన్నారు.

మెక్సికోకు భారతీయ క్రీడాకారుల పయనం

న్యూఢిల్లీ, అక్టోబర్ 2— మెక్సికో ఒలింపిక్ పోటీలలో పాల్గొనే భారతీయ బృందంలోని అథిలిటిక్స్, వెయిట్‌లిఫ్టింగ్ జట్టు ఇక్కడ నుంచి మెక్సికోకు బయలుదేరింది.

వారికి పాలం విమానాశ్రయంలో అసంఖ్యాకులైన క్రీడాభిమానులు వీడ్కోలుచెప్పారు

ఈ బృందం వెంట అథిలిటిక్ శిక్షకుడు శ్రీ జి. లక్ష్మణన్, కార్ దర్శి మొహిందర్‌సింగ్ గిల్ కూడా వెళ్ళారు.

నెల్లూరులో గోడకూలి 8 మంది మరణం

ఇద్దరికి గాయాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, అక్టోబరు2— మొన్న సాయంత్రం ఇక్కడ అమెరికన్ పాపిస్ మిషన్ గర్ల్స్ హైస్కూలు ప్రహరీ గోడ విరిగి మీద పడినందున ఎనిమిది మంది మృతి చెందారని ఇద్దరికి గాయాలు తగిలాయని తెలుస్తున్నది.

ఒక గంటసేపు ధారా పాతంగా వర్షం కురిసిన ఫలితంగా ఆ గోడ నాని విరిగిపడిపోయినట్టు భావించబడుతోంది.

ఆరుగురు అక్కడికక్కడే మరణించారని, అనంతరం ఇద్దరు ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మృతి చెందారని, ఇద్దరు పురుషులకు కూడా గాయాలు తగలగా ఆస్పత్రిలో చేర్చారని తెలిసింది.

మృత దేహాలను దర్యాప్తుకు, గుర్తింపుకు శవపరీక్షకు ఆస్పత్రికి తరలించారు, మరణించిన వారిలో అయిదుగురు స్త్రీలు ఇద్దరు పిల్లలు ఒక బాలిక వున్నారు వారిలో నలుగురు ఒకే కుటుంబానికి చెందినవారు.

మొన్న సాయంత్రం కుంభవృష్టి కురిసినందున రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్డు పూర్తిగా మునిగిపోయింది.

పాఠశాల ప్రహరిగోడ వారగా మోకాలిలోతు నీటిలో మరణించినవారు, గాయపడిన వారు నడుస్తూవుండగా గోడకూలి మీద పడినట్టు తెలుస్తున్నది.

సమాచారం అందినవెంటనే పోలీసులు హుటాహుటిగా ప్రమాదస్థలికి తరలివెళ్ళి స్థానికుల సహాయంతో శిథిలాల నుంచి శవాలను వెలికితీశారు.

జిల్లా కలెక్టర్ శ్రీ శంకరన్, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. విజయ రామారావు జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ వి. చంద్రమౌళి డి. వై. ఎస్. పి. శ్రీ వి. రామచంద్రరావు, మున్సిపల్ అధ్యక్షులు శ్రీ ఎ. వెంకటరెడ్డి ప్రమాదస్థలిని సందర్శించారు

నిజాం నవాబు భవనం

ప్రభుత్వం ఉత్తరువుపై హైకోర్టులో రిట్ పిటిషన్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 2— నిజాం నవాబు "పర్మానా"ను కొట్టివేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అధికారం వున్నదా? అన్నదియం రాజ్యాంగ సంబంధమైన ప్రశ్నను రేకెత్తించే అవకాశంవున్నది

ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ ఎ. సాంబశివరావు విచారణకు తీసుకున్న ఒక రిట్ పిటిషన్‌లో ఈ ప్రశ్న తలఎత్తింది

గోషామహల్ దారదారి మా సాని కిబ్రింగ్ కమిటీ అధ్యక్షుడుగా శ్రీ మొహమ్మద్ షినాయ్ ఈ రిట్ పిటిషన్ దాఖలు చేశారు.

భవనాన్ని ఉపయోగించడానికి లైసెన్సు పొందిన వ్యక్తిగా తన్ను దానిపై నిజాం ఎట్టి అధికారాలు లేవన్న ప్రాతిపదికన ప్రభుత్వం దానిని ఆక్రమించుకొనడానికి చేసినఉత్తరువును పిటిషన్ సవాలు చేస్తున్నది.

సిమెంట్ కార్మికుల సమ్మె వాయిదా

కేంద్ర మంత్రి హామీదృష్ట్యా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 2— ఐ.ఎన్.టి.యు.సి. పిలుపు పురస్కరించుకొనిఅయిదు సిమెంటు ఫ్యాక్టరీలలోని అయిదు వేలమంది కార్మికులు ఈ నెలాఖరులో చేయతలపెట్టిన సమ్మెను వాయిదా వేశారు.

వేజ్‌బోర్డు నిర్ణయించిన వేతనాలు అమలుపరచనందుకు నిరసనగా ఈ సమ్మె ఉద్దేశింపబడిందని, అయితే ఈ విషయంలో తగిన చర్యలు గైకొనగలమని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ జైకిషన్ లాల్‌హాథీ హామీ ఇచ్చిన దృష్ట్యా వాయిదా వేయడం జరుగుతున్నదని ఐ.ఎన్.టి.యు.సి. రాష్ట్ర శాఖ అధ్యక్షులు శ్రీ జి. సంజీవరెడ్డి ప్రకటించారు.

సేవాదాస్ జీ వారసునిగా శ్రీ గ్యాన్‌దాస్‌జీ

హైదరాబాద్‌లో ఉత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 2— హుస్సేన్ ఆలం దగ్గర ఉదాసీన్ మఠ్‌లో జరిగిన సభలో మహంత్ సేవాదాస్‌జీ ఉత్తరాధికారిగా మహంత్‌గా శ్రీ గ్యాన్‌దాస్‌జీ బాధ్యత స్వీకరించారు.

ఈ ఉత్సవానికి ఇండియా వివిధ ప్రాంతాల నుంచి పెక్కుమంది మహంతులు హాజరయారు. ఉత్సవాలు సంప్రదాయ పద్ధతిలో మంత్రపఠనం కొనసాగుతుండగా ఘనంగా జరిగాయి.

జూలై 11 న మరణించిన బాబా సేవాదాస్‌జీ వారసులుగా శ్రీ గ్యాన్‌దాస్‌జీ బాధ్యత స్వీకరించారు.



అన్నితరగతులలో స్త్రీలు కొన్నటికెట్లకుమాత్రంపరిమితం

బంగారుగాజులు ప్రదర్శింపబడుచున్న అన్నికేంద్రములలో స్త్రీలు కొన్నటికెట్లపైగల నెంబర్లతో ప్రయిజుస్కీము గలదు.

మొదటిబహుమతి 6 బంగారపుగాజులు
రెండవబహుమతి 4 బంగారపుగాజులు
మూడవబహుమతి 2 బంగారపుగాజులు
త్వరపడండి
ఉంగు, నైజాం-లక్ష్మీ
బడెడ్-జయలక్ష్మి

మంచి చిత్రం, చాలామంచి చిత్రమని పత్రికలు, ప్రజలు పొగుడుచున్న అత్యుత్తమ జాన పదచిత్రం! చక్కనికథతో చిక్క నినటనతో బ్రహ్మాండంగా నిర్మించి నచిత్రరాజమిది